తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
29 జనవరి 2025
సంపుటి : 218
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## థియేటర్లకు తెలంగాణ హైకోర్టు షాక్

- 16 ఏళ్ల లోపు పిల్లలకు టైమింగ్స్
- ఉదయం 11 తరవాత..రాత్రి 11 లోపు మాత్రమే అనుమతి

హైదరాబాద్,
పుష్ప 2' సినిమా ప్రీమియర్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన అనంతరం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుని ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచుకోవడాలు వంటి వెసులుబాటు ఉండదని -మిగతా 3 లో




## అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఎత్తివేత

- కొత్త ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్న ట్రంప్
- దిగుమతి సుంకాలతో భర్తీ చేసుకునేలా ప్లాన్

వాషింగ్టన్,
అమెరికా పౌరులకు ఆదాయపు పన్ను నుంచి విముక్తి కల్పించేలా సోమవారం ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసి ఆర్థిక వ్యవస్థలోకి నిధుల -మిగతా 3 లో



## అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ

- కేజ్రీవాల్ అద్దాల మేడలో నివాసం
- ఎన్నికల ప్రచారంలో విరుచుకుపడ్డ రాహుల్

న్యూఢిల్లీ,
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో దిల్లీలోని ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. అధికారంలోని ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించారు. అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ కొట్టించారని, -మిగతా 3 లో




## ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా ప్రోత్సహిస్తాం

- టెంపుల్ టూరిజం పట్ల నిర్లక్ష్యం వహించారు
- కో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇది సినిమా షూటింగ్‌లకు అద్భుతమని చెప్పిన నటుడు చిరంజీవి




రంగారెడ్డి,తరంగాలు
ప్రకృతి రమణీయతకు మారుపేరుగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏటా కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది. తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం. -మిగతా 3 లో



## ఢిల్లీ ఎన్నికల్లోనూ బాబు ప్రచారం

- ఫిబ్రవరి 1న తెలుగు ఏరియాల్లో పర్యటన
- బిజెపి ఆహ్వానంతో ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు

అమరావతి,
దేశ రాజధాని న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రచారం చేయనున్నారు. బీజేపీ అభ్యర్థుల తరపున ఆయన ఈ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. -మిగతా 3 లో



## హైదరాబాద్‌లో మరో రెండు ఐటీ పార్కులు

- హైటెక్ సిటీ తరహాలో ఏర్పాటు చేసే లక్ష్యం
- వందకోట్ల పెట్టుబడితో ముందుకొచ్చిన డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ
- ప్రతినిధులతో చర్చించిన ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,
నగర శివారుల్లో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు తెలిపారు. హైటెక్ సిటీ తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. హైదరాబాద్ లో రూ.100కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన 'డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు -మిగతా 3 లో

## ఇంత క్రూరంగా కూడా చంపుతారా ?




- వెంకటమాధవి హత్య కేసులో నివ్వెరపోయే నిజాలు
- గురుమూర్తిని అరెస్ట్ చేసి సీన్ రీ కన్‌స్ట్రోన్ చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్,తరంగాలు
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మీర్‌పేట హత్య కేసులో నిందితుడు గురుమూర్తిని పోలీసులు మంగళవారం మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. కేసు వివరాలను రాచకొండ -మిగతా 3 లో

## నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ

### రైతుభరోసా పేరుతో కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోంది

- జిల్లాలో వరి ఉత్పత్తిని పెంచేలా చేసిన కేసీఆర్
- రైతుబంధు ఉంటే కెసిఆర్‌ను గుర్తుంచుకుంటారన్న కుళ్లు
- ఇచ్చిన హామీలపై ప్రజలు కాంగ్రెస్‌ను నిలదీయాలి
- నల్లగొండలో ఇదో విజయోత్సవ సభలా ఉంది
- నల్లగొండ రైతు ధర్నాలో కేటీఆర్ విమర్శలు






నల్గొండతరంగాలు
ఆనాడు నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఈ జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ ఏం చేశారని అసెంబ్లీలో ఓ మంత్రి అడిగారన్న ఆయన.. వరి ఉత్పత్తిలో జిల్లాను నెంబర్ వన్ చేశారని చెప్పారు. ఇక్కడికి గోదావరి జలాలలను తరలించిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. నల్గొండ క్లాక్‌టవర్ కూడలిలో భారాస రైతు మహా ధర్నాలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ -మిగతా 3 లో

# ఫార్ములాను అడ్డుకున్న సిఎం రేవంత్

## పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్తరంగాలు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫార్ములా ఈ కేసు వ్యవహారంలో సీఎంపై కేసు నమోదు చేయాలని నార్సింగి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆర్ఎస్పి ఫిర్యాదు చేశారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎష్ నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను రాజకీయాల్లో రాకముందు ఐపీఎస్ అధికారిగా, క్రైమ్ బ్రాంచ్ డీసీపీగా, అడిషనల్ డీజీపీగా, వార్ క్రైమ్స్ ఇన్వెస్టిగేటింగ్ అధికారిగా ఐక్యరాజ్యసమితిలో పనిచేశా. రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల లేని అవినీతిని పేపర్ మీద పెట్టి అనవసరంగా తెలంగాణకు నష్టం చేస్తున్నాడు అని మండిపడ్డారు. కాగా, ఫార్ములా ఈ రేసు కేసులో మాజీ మంత్రి కెటిఆర్.. చట్ట విరుద్ధంగా, ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ కంపెనీకి దాదాపు రూ.53 కోట్లు ట్రాన్స్ ఫర్ చేసినట్లు గుర్తించిన ఏసీబీ ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే.

# బండిసంజయ్ దిష్టిబొమ్మ దహనం



రాజన్న సిరిసిల్ల,తరంగాలు
ప్రజా గాయకుడు గద్దర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండపల్లిలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తన ఆట, పాటలతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గద్దర్పై సంజయ్ నోరు పారేసుకోవడం సరైంది కాదన్నారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాగా, 'నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేస్తే.. నక్సలైట్లతో కలిసి ఎంతో మందిని గద్దర్ హత్య చేయించారు. అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎందుకు ఇవ్వాలి' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

# ఆరాంఘర్ ఫ్లై ఓవర్పై ప్రమాదం

## -డివైడర్ను ఢీకొన్న టూ వీలర్
## -ప్రమాదంలో ముగ్గురు యువకుల దుర్మరణం

హైదరాబాద్,తరంగాలు




హైదరాబాద్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ మండలం శివరాంపల్లి క్రాస్ రోడ్ సమీపంలో ఆరాంఘర్ ఫ్లై ఓవర్ పై ఓ బైక్ డివైడర్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరొకరిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందడంతో... ఈ ఘటనలో మృతుల సంఖ్య మూడుకు చేరింది. సోమవారం అర్ధరాత్రి రాత్రి ఒంటి గంట సమయంలో ప్రమాదం జరిగింది. పోలీసులు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. ముగ్గురు మైనర్ బాలురు బహదూర్పురా నుంచి ఆరాంఘర్ వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న స్కూటీ ప్రమాదానికి గురైంది. అతివేగం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన ఈ ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ను సీఎం రేవంత్ రెడ్డి ఈ జనవరి మొదటి వారంలో ప్రారంభించారు.

# ఢిల్లీలో నాలుగంతస్థుల భవనం కూలి నలుగురు మృతి

న్యూఢిల్లీతరంగాలు
ఉత్తర ఢిల్లీలోని బురారి ప్రాంతంలో సోమవారం సాయంత్రం నాలుగంతస్తుల భవనం కూలి ఇద్దరు అమ్మాయిలు సహా మొత్తం ముగ్గురు మరణించారని పోలీసులు మంగళవారం తెలిపారు. ఆస్కర్ పబ్లిక్ స్కూల్ సమీపంలో కొత్తగా కడుతున్న భవనం కూలిపోయింది. ఇప్పటి వరకు 12 మందిని కాపాడినట్లు, మూడు శవాలను శిథిలాల నుంచి వెలికి తెచ్చినట్లు పోలీసులు తెలిపారు. చనిపోయిన వారిలో సాధన(17), రాధిక(7), మరో వ్యక్తిని ఇంకా గుర్తించాల్సి ఉందని పోలీసులు వివరించారు. ఇప్పటికీ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సమాచారం. 'మేము దర్యాప్తును ప్రారంభించాము. అనేక టీమ్లను రూపొందించాము. బిల్డింగ్ ఓనర్పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము' అని ఓ పోలీస్ అధికారి తెలిపారు.

# మైనర్ బాలికలపై నలుగురు యువకులు అత్యాచారం



హైదరాబాద్,తరంగాలు
14 ఏళ్ల మైనర్ లంబాడా అమ్మాయిపై నలుగురు యువకులు అత్యాచారం చేశారు. ఈ ఘటన రెండు సంవత్సరాల క్రితం చత్రినాక వద్ద చోటు చేసుకుంది. నిందితులు, అమ్మాయిని మాయమాటలు చెప్పి ఓ ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెకు మద్యం తాగించేందుకు యత్నించారు. ఆమె నిరాకరించగా, నిందితులు ఆమెను లైంగికంగా వేధించారు. ఒకరు ఆమె పొట్టపై తన్నడంతో, ఆమె అచేతనంగా పడిపోయింది. కొన్ని గంటల తర్వాత, ఆమె స్పృహ లోకి వచ్చింది. తన బట్టలు చిరిగిపోయి ఉన్నాయని, శరీరంలో నొప్పిగా అనిపించిందని తెలిపింది. ఆపై, అక్కడి నుంచి బయటకు వచ్చి పరుగెత్తి.. తల్లిదండ్రులకు జరిగిన విషయం వివరించింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితులపై సామూహిక అత్యాచారం, లైంగిక వేధింపు కేసు నమోదైంది. న్యాయ విచారణలో నిందితులు అమ్మాయిని వివాహం చేసుకోవాలని కోరారు. అయితే ఆమె న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగించింది. మేజిస్ట్రేట్ సమక్షంలో నిర్వహించిన ఐడెంటిఫికేషన్ పరేడ్లో, బాలిక నిందితులను స్పష్టంగా గుర్తించింది. కోర్టులో పలుమార్లు నిందితుల తరపు న్యాయవాదులు క్రాస్ ఎక్జామినేషన్ చేసినా బాలిక ధైర్యంగా నిలబడిందని ఒక పోలీసు అధికారి తెలిపారు. కోర్టు బాలికకు రూ.7 లక్షల పరిహారం మంజూరు చేసింది. అయితే, బాలికను ఈ ప్రమాదంలోకి లాగిన స్నేహితురాలు ఇంకా జువెనైల్ న్యాయ మండలిలో విచారణ ఎదుర్కొంటోంది. ఘటన జరిగిన సమయంలో బాధితురాలు మైనర్ గా ఉన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితులకు కోర్టు కఠినమైన శిక్ష విధించింది. ఇద్దరు నిందితులకు 25 సంవత్సరాల శిక్ష విధించగా, మరో ఇద్దరికి 5 సంవత్సరాల శిక్ష విధించింది. ఘటన అనంతరం బాధిత బాలికను వివాహం చేసుకునేందుకు నిందితులు సిద్ధ పడ్డారు. కానీ బాలిక న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగించి నిందితులకు శిక్ష పడేలా పోరాటం చేసిందని పోలీసులు తెలిపారు.

# కుంభమేళాలో టెలికమ్ సేవలు అద్భుతం

## -కోట్లాది మంది వచ్చినా అంతరాయం లేకుండా సేవలు



లక్నో,తరంగాలు
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ఘనంగా జరుగు తోంది. కోట్లాదిమంది తరలి వస్తున్నా..టెలికామ్ సేవలకు ఎక్కడా అంతరాయం కలగడం లేదు. ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు లక్షలాది మంది తరలి వస్తున్నారు. ఇంతమందికి సౌకర్యాలు కల్పించడమంటే మాటలా? అంతేకాదు ఇంతమందికి ఎలాంటి అంతరాయం లేకుండా టెలికాం సేవలు అందించడమూ కత్తిమీద సామే. అలాంటిది భక్తజనం పోటెత్తుతున్నా కాల్స్కు అంతరాయం లేకుండా, మెరుగైన ఇంటర్నెట్ సేవల్ని స్థానిక యంత్రాంగంతో కలిసి టెలికాం కంపెనీలు అందిస్తున్నాయి. మహా కుంభమేళాకు వచ్చే ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నెట్వర్క్ సేవల్ని అందించాలనే లక్ష్యంతో దాదాపు అన్ని టెలికాం సంస్థలు ఈ ప్రాంతంలో తమ సేవల్ని పెంచుకున్నాయని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ అండ్ కమాండ్ సెంటర్ (ఐఅఅఅ) నిర్వాహకులు తెలిపారు. ఎయిర్టెల్, బీఎస్ఎన్ఎల్, జియో, వొడాఫోన్ ఐడియా కలిసి కుంభమేళా జరిగే ప్రాంతంలో మూడు విపత్తు ప్రతిస్పందన నిర్వహణ కేంద్రాల్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో కమ్యూనికేషన్ కోసం, సంక్షోభ పరిస్థితుల్లో వెంటనే చర్యలు చేపట్టేందుకు ఇవి సాయం చేస్తాయని తెలిపారు. అంతేకాదు టెలికాం ప్రొవైడర్లు 53 వరకు సహాయక కేంద్రాల్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రయాగ్రాజ్లో కొత్తగా 328 టవర్లు, మొత్తం 328 బీటీఎస్లు ఏర్పాటు చేశారు. హై స్పీడ్ నెట్వర్క్ కవరేజ్ అందించేందుకు 92 కిలోమీటర్ల వరకు ఆప్టికల్ ్ణఫైబర్ కేబుల్స్ వేశారు. కుంభమేళాలో పొరపాటున ఎవరైనా తప్పిపోతే వారి సమాచారం తెలుసు కొనేందుకు నెట్వర్క్ సదుపాయం అనేది కీలకం. దీంతో టెలికాం సంస్థలు తమ నెట్వర్క్ సేవల్ని మెరుగుపరుచుకున్నాయి. ఎయిర్టెల్ కొత్తగా 287 సైట్స్ (టవర్స్), 78 సెల్స్ ఆన్ వీల్స్ ఏర్పాటు చేసింది. మునుపటి కుంభమేళాతో పోలిస్తే ప్రస్తుతం నెట్వర్క్ సదుపాయం మెరుగ్గా ఉందని మహాకుంభ్ నగర్ అదనపు జిల్లా మెజిస్ట్రేట్ వివేక్ చతుర్వేది తెలిపారు. డిజిటల్ పేమెంట్ సదుపాయం ఉండటంతో డబ్బును వెంట తీసుకెళ్లే సమస్య లేదన్నారు. ఇక ఏదైనా సమస్య ఎదురైతే అధికారులకు సమాచారం అందించడం కూడా ప్రస్తుతం సులువుగా మారిందన్నారు. పన్నెండేళ్లకు ఒకసారి జరిగే ఈ కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. ఈ వేడుక ముగింపు నాటికి 40 కోట్లకు పైగా భక్తులు తరలివస్తారని అంచనా. ఇలా 45 రోజుల పాటు ఈ జరగనుంది. ఇప్పటి వరకు 8 కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. బుధవారం మౌని అమావాస్య రోజు సుమారు 10 కోట్ల మంది భక్తులు తరలివస్తారని అంచనా.

# వేదిక కూలి ఐదుగురు దుర్మరణం


## విషాదంగా యూపి లడ్డూ మహోత్సవం



లక్నో,తరంగాలు
ఉత్తర ప్రదేశ్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లడ్డూ మహోత్సవం నిర్వహిస్తున్న ఓ వేదిక కుప్పకూలింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. 60 మందికి పైగా భక్తులు గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. యూపీలోని బాగ్పత్లో ఆదినాథుడి నిర్వాణ లడ్డూ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా చెక్కతో ఏర్పాటుచేసిన వేదిక కుప్పకూలింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. అంతేకాక.. జైన శిష్యులు, పోలీసు సిబ్బందితో సహా 60 మందికి పైగా గాయపడ్డారు. మరికొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రమాదంపై సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# వాతావరణంలో మార్పులు

సంగారెడ్డి జిలాతరంగాలు



:హైదరాబాద్లో సగటు ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెల్సియస్ పరిధిలో ఉంటాయి. అయితే, ఇటీవల జనవరి మధ్యకాలం నుంచి వీటిలో గణనీయమైన హెచ్చుతగ్గులు చోటుచేసుకున్నాయి. ఉదాహరణకు, జనవరిలో ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయాయి. ఏప్రిల్ నాటికి ఉష్ణోగ్రత 36-34 డిగ్రీల మధ్యకు చేరుకుంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. గడిచిన 5 సంవత్సరాలతో పోలిస్తే ఫిబ్రవరిలో వచ్చిన వాతావరణ మార్పులు చాలా క్లిష్టంగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. జనవరిలోనే హైదరాబాద్ చల్లగా ఉంటుంది. ప్రతి ఏడాది జనవరిలో సగటున ఉష్ణోగ్రతలు 15.6 నుండి 28.5 వరకు నమోదు అవుతాయి. 2022లో జనవరిలో 12లో సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. 2020 లో 11 డిగ్రీల ఉష్ణోగ్రతలు కూడా నమోదయ్యాయి. ఒక 2015 జనవరిలో మాత్రం 34 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సంవత్సరం వాతావరణ మార్పులు ప్రకృతిపై తీవ్రమైన ప్రభావం చూపుతాయని తెలుస్తోంది. ముఖ్యంగా, హైదరాబాదులో విపరీతమైన వేడిగాలులు, వర్షాలు కనిపించవచ్చు. వాతావరణ మార్పులతో పర్యావరణం, పై నా ప్రతికూల ప్రభావం పడనుంది. .పర్యావరణ నిపుణులు గమనించిన విధంగా, క్లైమేట్ మార్పుల వల్ల హైదరాబాద్ వంటి నగరాల్లో కాలుష్యం అధికమవుతోంది. ఇది ప్రజలలో శ్వాస సంబంధిత వ్యాధులు ఎక్కువ అవ్వడానికి కారణమవుతోంది. కాగా ఫిబ్రవరి 15 వరకు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయని వాతావరణ సంచాలకులు నాగరత్నమ్మ తెలిపారు. ఒక్కొక్కప్పుడు చల్లగాలులు, మరొక్కప్పుడు వేడిగాలులు వీస్తాయన్నారామె. ఇక ఫిబ్రవరి 15 తర్వాత వేడి తీవ్రత పెరుగుతుందని, నగర వాసులు అప్రమత్తంగా ఉండాలని ఆమె హెచ్చరించారు.

# థియేటర్లకు తెలంగాణ హైకోర్టు షాక్

(మొదటి తరువాయి)

స్పష్టంగా ప్రకటించింది. సంక్రాంతికి వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమాకు టికెట్ల ధరను పెంచుకునే వెసులుబాటు కల్పించినా.. కోర్టు కలగజేసుకోవడంతో.. వెంటనే టికెట్ల ధరలను తగ్గించారు. దీంతో చిన్న సినిమాలకు ఏమోగానీ.. భారీ బ్జడెట్‌తో రూపొందే సినిమాలకు మాత్రం అంతే భారీగా ఇబ్బంది నెలకొంది. ఇదిలా ఉంటే.. తాజాగా హైకోర్టు.. ఫ్యామిలీ ఆడియన్స్‌కు, థియేటర్ సినిమాలకు మరో భారీ షాక్ ఇచ్చింది. ఇకపై థియేటర్స్‌లో పిల్లలు సినిమా చూడాలంటే నిర్దిష్ట సమయంలో మాత్రమే చూడాలనేలా తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 11 గంటల్లోపు, రాత్రి 11 గంటల తరువాత 16 ఏళ్లలోపు పిల్లలను సినిమాలకు అనుమతించరాదని థియేటర్లకు హైకోర్టు తెలిపింది. 'గేమ్ ఛేంజర్' మూవీ టిక్కెట్ ధరల పెంపును, అదనపు షోలకు అనుమతించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన 4 పిటిషన్లపై విచారణ చేపట్టగా.. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ హైకోర్టు గత ఉత్తర్వుల మేరకు బెనిఫిట్ షోకు అనుమతిస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పునః సమీక్షించి, ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతించరాదని నిర్ణయం తీసుకుంటూ జనవరి 11న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రజా ప్రయోజనాలు, ఆరోగ్యం, రక్షణలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వకూడదనేలా నిర్ణయం తీసుకుందని తెలిపారు. అలాగే సినిమాటోగ్రఫీ నిబంధనల ప్రకారం ఉదయం 8.40లోపు, అర్ధరాత్రి 1.30 గంటల తర్వాత సినిమాలకు అనుమతించరాదని పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్లను అనుమతించరాదని, లేని పక్షంలో అది వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రస్తుతం మల్టీప్లెక్స్ థియేటర్లలో చివరి షో అర్ధరాత్రి 1.30 గంటల వరకు నడుస్తుందని, ఇందులో మైనర్ల ప్రవేశానికి ఎలాంటి నియంత్రణలు లేవని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా, 'పుష్ప 2' బెనిఫిట్ షో సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడ్డాడని.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని సూచించారు. ఇప్పుడు కోర్టు ఇచ్చిన ఆదేశాలతో సెకండ్ షోలకు 16 సంవత్సరాల లోపు వారి నిషేధాన్ని అమలు చేయటం వల్ల అది కచ్చితంగా వసూళ్లపై ప్రభావం చూపుతుంది. అసలే ఓటీటీలు వచ్చి.. ప్రేక్షకులను థియేటర్లకు రానివ్వకుండా చేస్తుంటే.. ఇప్పుడీ ఆదేశాలు మరింతగా థియేటర్లపై ప్రభావం చూపే అవకాశం అయితే లేకపోలేదు.

# ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

(మొదటి తరువాయి)

త్వరలో విధివిధానాలు ఖరారుచేస్తాంఅని సీఎం అన్నారు. రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు ఉన్నాయి. ఎక్స్ పీరియం పార్కులో రూ.లక్ష నుంచి రూ.3.5కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్ పీరియంను తీర్చిదిద్దారు. దీనిలో వివిధ ఆకృతుల్లో రాక్ గార్డెన్‌ను సిద్ధం చేశారు. 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. రూ.150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతంగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. 'అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. మందిరాల దర్శనాల కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం. అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదన్నారు. ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం. పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం అన్నారు. ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.. అనంతరం నటుడు చిరంజీవి మాట్లాడుతూ రాందేవ్‌ను కొనియాడారు. 'పొద్దుటూరు ప్రదేశం నాకు ముందే తెలుసు. నేను ఇల్లు కట్టుకున్నప్పుడే రాందేవ్ నాకు కొన్ని విదేశీ మొక్కలు ఇచ్చారు. మా ఇంటి వద్ద పెరిగిన మొక్కలను చూస్తే చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. మన హైదరాబాద్‌లోనే ఇలాంటి మొక్కలను రాందేవ్ తీసుకురావడం అభినందనీయం. ఆయన వ్యాపారవేత్తగా కాకుండా కళాకారుడిగా కనిపించారు' అని చిరంజీవి అన్నారు. ఎక్స్‌పీరియం పార్కు హైదరాబాద్‌కు తలమానికం అవుతుందని, ఒక కళాఖండంగా మిగిలిపోతుందని చిరంజీవి అన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు ఇలాంటి మొక్కలు, కళాకృతులు చూస్తుంటాం. ఇండియాకు తీసుకెళ్తే బాగుండని అనిపించేది. ఇక్కడ హైదరాబాద్ శివారులో అవి లభిస్తున్నాయంటే, చాలా ఆనందంగా ఉంది. మా ఇంటి దగ్గర నేను రోజూ కూర్చొనే ప్రదేశంలో బయటకు కనపడకుండా ఫెన్సింగ్‌లా డిజైన్ చేయమంటే, రాందేవ్ అద్భుతంగా చేసి ఇచ్చారు. నా ఇంటి చుట్టూ చాలా చక్కని చెట్లు పెట్టుకున్నా. రాందేవ్ 'కొత్తగా మొక్కలు వచ్చాయి చూస్తారా' అని అడుగుతూ ఉంటారు. ఒకప్పుడు వాటి ధరలు వేలు, లక్షల్లో ఉండేవి. ఇప్పుడు కోట్లలో ఉంటున్నాయి. అసలే నా సంపాదన అంతంత మాత్రంగా ఉంది. కొనలేనేమో అనిపించింది. గౌరవ ముఖ్యమంత్రితో ఇక్కడకు వచ్చి, చూస్తే ఇవన్నీ కొనేయాలనిపిస్తోంది' 'ఇలాంటి వాటిని పెట్టాలంటే వ్యాపార దృక్పథం ఉంటే సరిపోదు. అందుకే రాందేవ్‌లో ఒక ఆర్టిస్ట్‌ను చూస్తా. మొక్కలపై అంత ఇష్టం లేకపోతే దాదాపు పాతికేళ్ల ప్రయోగాలు చేస్తూ, విదేశాల్లో ఉన్న అరుదైన మొక్కలను సైతం ఇక్కడకు తీసుకొచ్చి, ఇది సాధ్యమే అని నిరూపించారు. ఎక్స్‌పీరియంలోని శిలాకృతులు మన హైదరాబాద్‌కు అందం తీసుకొస్తాయి. డబ్బులు, స్థలం ఉంటే ఎవరైనా రియల్ ఎస్టేట్ చేద్దామని అనుకుంటారు. ప్రభుత్వ అనుమతి తీసుకుని, పెద్ద మల్టీస్టోర్ బిల్డింగ్ కడితే, తరాలు నిలిచిపోతుంది. కానీ, రాందేవ్ తన మదిలో ఉన్న దాన్ని వాస్తవంలోకి తీసుకొచ్చారంటే నిజంగా హ్యాట్సాఫ్. 'ఇది షూటింగ్స్‌కు ఇస్తారా రాందేవ్' అని అడిగితే, 'ఫస్ట్ మీ మూవీ షూట్ అయితే ఇస్తా' అన్నారు. ఇప్పుడు కొత్త హీరోయిన్‌ను తీసుకొచ్చి స్టెప్పులు వేయాలంటే ఈ ఎండలో ఎలా ఉంటుందో. వచ్చే శీతాకాలంలో చూద్దాం. ఈలోగా వర్షాలు పడి, మరింత పచ్చదనం పెరుగుతుంది. ఒకట్రెండు ఏళ్లలో కంటికి ఇంపుగా ఉంటుంది. ప్రభుత్వం కూడా రాందేవ్ ఆలోచనలకు సహకారం అందించి, టూరిజం అభివృద్ధికి కృషి చేస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఎక్స్‌పీరియం హైదరాబాద్‌కు అద్భుతమైన ల్యాండ్ మార్క్ అవుతుంది. హైదరాబాద్ ఇల్లు అనుకుంటే, ఇంట్లో చక్కని పెయింటింగ్ పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఈ రోజు ఎక్స్‌పీరియం అలాంటిది' అని చిరంజీవి అన్నారు.

## ఇంత క్రూరంగా కూడా చంపుతారా ?

(మొదటి తరువాయి)

సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. వెంకట మాధవి హత్య కేసు దర్యాప్తులో ఆధారాలు సేకరించేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు. 'ఒక మనిషిని ఇంత క్రూరంగా చంపుతారా?' అని మేం నివ్వెరపోయామన్నారు. భార్యను ఇంత దారుణంగా చంపిన గురుమూర్తిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు.' క్షణికావేశంలో జరిగిన హత్య కాదు.. పథకం ప్రకారమే హత్య చేశాడు. గురుమూర్తి స్వతహాగానే క్రూరుడు' అని సీపీ వివరించారు. 'సంక్రాంతి పండగకు మాధవి, గురుమూర్తి తమ పిల్లల్ని తీసుకుని బంధువుల ఇంటికి వెళ్లారు. 15న పిల్లల్ని బంధువుల ఇంటి వద్దే వదిలేసి వెంకటమాధవి, గురుమూర్తి రాత్రి 10.41 గంటలకు ఇంటికి చేరుకున్నట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో గుర్తించాం. 16న ఉదయం 8 గంటలకు ఆమెతో అకారణంగా గొడవ పెట్టుకొని ఘర్షణకు దిగాడు. మాధవి తలను గోడకేసి కొట్టి కిందపడిపోయిన తర్వాత గొంతు నులిమి హతమార్చాడు. ఇంట్లో ఉన్న కత్తితో కాళ్లు, చేతులు, శరీరం, తల నాలుగు భాగాలుగా కట్ చేశాడు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మృతదేహాన్ని ముక్కలు చేసినట్టు గుర్తించాం. వాటర్ హీటర్‌తో నీళ్లు మరిగించి శరీర భాగాలను ఉడక బెట్టాడు. ఆ తర్వాత వాటిని స్టవ్‌పై పెట్టి కాల్చాడు. రోకలి బండతో ఆ భాగాలను దంచి పొడి చేశాడు. ఆ పొడిని ప్లాస్టిక్ బకెట్‌లో తీసుకెళ్లి జిల్లెలగూడ చెరువులో పోశాడు. ఇంట్లో మొత్తం ఆనవాళ్లు లేకుండా చేసిన తర్వాత బంధువుల ఇంటికి వెళ్లి పిల్లల్ని తీసుకొచ్చాడు' 'అమ్మ ఏది' అని పిల్లలు అడిగితే ఎక్కడికో వెళ్లిందని చెప్పాడు. చంపినట్లు భౌతిక ఆధారాలు లేకుంటే.. కేసు నుంచి తప్పించుకోవచ్చని భావించాడు. పిల్లలు ఉంటే సాక్ష్యం చెబుతారనే అనుమానంతో వారిని బంధువుల ఇంటి వద్దే ఉంచాడు. రెండ్రోజుల తర్వాత మాధవి తల్లిదండ్రులు అడిగితే.. పోలీస్ స్టేషన్‌కు వచ్చి మిస్సింగ్ కేసు పెట్టారు. ఈ విషయాలన్నీ మాధవి మేనమామకు గురుమూర్తి చెప్పాడు. గురుమూర్తి చాలా క్రూరమైన స్వభావం కలిగిన వ్యక్తి. ఆర్మీలో 15 ఏళ్లు పనిచేశాడు. ఒక పథకం ప్రకారమే భార్యను హత్య చేశాడు. సాంకేతిక ఆధారాలు సేకరించాం అని వివరించారు. వెంకటమాధవి హత్య కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నాం. భార్యను కిరాతకంగా చంపడంపై గురుమూర్తిలో కొంచమైనా పశ్చాత్తాపం లేదు. హత్య కేసులో నిందితుడు ఉపయోగించిన స్టవ్, కత్తి, రోలర్, రోలర్ స్టోన్, బకెట్, వాటర్ హీటర్, రూమ్ ఫ్రెషనర్, యాసిడ్ బాటిల్, డోర్ మ్యాట్, స్క్రాప్ బకెట్, సర్ఫ్ ప్యాకెట్, బ్లాక్ కలర్ షర్ట్, మృతురాలి డ్రెస్, రెండు మొబైల్ ఫోన్లు సహా మొత్తం 16 వస్తువులను సీజ్ చేశాం' అని సీపీ సుధీర్‌బాబు తెలిపారు.

## నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ

(మొదటి తరువాయి)

సహా పలువురు ముఖ్య నేతలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. తొలుత నాగార్జున కళాశాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అక్కడి నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ..' రైతు బంధు కింద కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రూ.73 వేల కోట్లు ఇచ్చింది. నల్గొండ బిడ్డలు జీవచ్ఛవంగా మారడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం అవుతుందని కేసీఆర్ ఎప్పుడో చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా రైతుబంధు నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తే ఆయనను ఎవరూ దేకరని, ఆ పథకాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ పేరే నిలబడుతదనే భయం సీఎం రేవంత్ రెడ్డి లో ఉన్నదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అందుకే రైతుబంధు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఇప్పుడు స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల కోసం రేవంత్ మళ్లీ రైతుభరోసా నాటకం ఆడుతున్నాడని, ఎన్నికలు అయిపోంగనే రైతుబంధు మళ్లీ బందేనని ఆయన విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను జనం నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అన్ని పంటలకు క్వింటల్‌కు రూ.500 బోనస్ ఇస్తమన్నడు. మరె ఎవరికన్నా బోనస్ పైసలు పడ్డయా..? ఇప్పుడు మాట మార్చి సన్నవడ్లు పండిస్తెనే బోనస్ ఇస్తం అంటున్నరు. ఇగ వ్యవసాయ మంత్రి అయితే సన్నవడ్లకు బోనస్ ఇచ్చుడు బాగుంది, రైతు భరోసా అక్కెరే లేదని రైతులే చెప్తున్నరు అంటున్నడు. ఇప్పుడు ఎన్నికలు ఉన్నయ్ కాబట్టి రైతుభరోసా ఇస్తం అని నాటకమాడుతున్నరు. ఈ నాటకాలను మీరు గమనించాలె. ఎన్నికలు అయిపోంగనే రైతు భరోసా కూడా బందైతది' అని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పుడు ఆరోగ్య శ్రీ అంటే వైఎస్ఆర్ యాదికొస్తరు. రైతుబంధు అంటే కేసీఆర్ గుర్తుకొస్తరు. అందుకే రైతుబంధు ఇస్తే కేసీఆర్‌కే పేరు వస్తదని, ఆయనను ఎవరూ దేకరని రేవంత్‌రెడ్డి భయపడుతున్నడు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని మీరు ఇక్కడ గమనించాలె అని అన్నారు. రైతుభరోసా పేరుతో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం.. ఇప్పుడు రైతులకు ఒక్కో ఎకరానికి రూ.17,500 బాకీ ఉన్నడు. కాంగ్రెసోళ్లు ఇప్పుడు మళ్లా ఓట్లు అడగడానికి వస్తరు. అప్పుడు ఈ బాకీ డబ్బులు అడుగుండ్రి. రుణమాఫీ ఏమైందని అడుగుండ్రి. ఏమైంది బోనస్ అని అడుగుండ్రి. ఆరుగ్యారంటీలు ఏమైనయని నిలదీయుండని కేటీఆర్ నల్లగొండ రైతులను కోరారు.

## అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ

(మొదటి తరువాయి)

కేజ్రీవాల్ అద్దాల మేడలో నివాసం ఉంటున్నారని, ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ విరుచుకుపడ్డారు. రాహుల్'కేజీవ్రాల్ తనకు తోచిన విషయాన్ని మాట్లాడుతూ ఉంటారు. మొదట్లో దిల్లీలో అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పారు. దేశ రాజధానిలో మార్పులు చూపిస్తానని అన్నారు. కానీ, పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రం కనిపించకుండా పోతారు. దిల్లీలో హింస జరిగే సమయంలో మాయం అయ్యారు. ఆయనకు కొత్తలో చిన్న కారు మాత్రమే ఉండేది. కానీ, తర్వాత శీష్ మహల్‌లో (అద్దాల మేడ) నివసించారు' అంటూ దిల్లీలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 'అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పి.. దిల్లీలో భారీ కుంభకోణమే చేశారు. కుంభకోణానికి కేజీవ్రాల్ రూపకల్పన చేశారు. కాబట్టి వాస్తవం బయటకి వచ్చింది. ఆప్ నేత మనీశ్ సిసోదియా జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం తమ పదవుల నుంచి తప్పుకున్నారు. పదవిలో ఉన్నప్పుడు ఆయన నివసించిన శీష్ మహల్‌ను మీరూ చూశారు. కేజీవ్రాల్ అత్యంత విలాసవంతమైన అద్దాల మేడలో నివాసం ఉన్నారు. ఇప్పుడు నిజాలు బయటపడ్డాయి. వారి రాజకీయాలు అందరికీ అర్థమయ్యాయి' అని అన్నారు. దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. అధికారంలోని ఆప్‌ను గద్దె దింపేందుకు ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కొంతకాలంగా 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ) అంటూ భాజపా విమర్శిస్తోంది. ఈ క్రమంలోనే శీష్ మహల్ గురించి ప్రస్తావిస్తూ రాహుల్ ఆప్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. దిల్లీలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి.

## అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఎత్తివేత

(మొదటి తరువాయి)

ప్రవాహాన్ని పెంచేందుకే ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలను ధనవంతులు చేసే వ్యవస్థ పునరుద్ధరణ దిశగా ఈ చర్య ఉపయోగపడుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. దుబాయ్‌లో పన్ను రహిత విధానం ఉంది. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వానికి లభించే ఆదాయంలో ఇన్‌కమ్ ట్యాక్స్ నుంచి వచ్చే మొత్తం చెప్పుకోదగ్గ స్థాయిలోఉంది. ట్రంప్ నిర్ణయంతో ఆ మేరకు కోతపడితే.. దానిని భర్తీ చేసుకొనేందుకు దిగుమతి సుంకాలను వాడుకోవాలన్నది ప్రణాళికగా చెబుతున్నారు. 'అమెరికన్లను ధనవంతులు, మరింత శక్తిమంతులుగా చేసే వ్యవస్థలోకి మనం వెళుతున్నాం. ఇతర దేశాలను సుసంపన్నం చేసేందుకు మన వారిపై పన్నులు వేసే బదులు.. మనమే విదేశాలపై పన్నులు విధించి అమెరికన్లను సంపన్నులు చేయాలి. వీటిని వసూలు చేసేందుకు ఎక్స్‌టర్నల్ రెవెన్యూ సర్వీసును ప్రారంభించాను' అని రిపబ్లికన్ సభ్యుల సమావేశంలో వ్యాఖ్యానించారు. అమెరికా చరిత్రలోనే 1870 నుంచి 1913 మధ్య ప్రజలు అత్యధిక సంపదతో తులతూగారని ట్రంప్ పేర్కొన్నారు. నాడు సుంకాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఉండేదని చెప్పారు. అప్పట్లో దిగుమతి సుంకాల నుంచి ప్రభుత్వానికి పెద్దమొత్తంలో ఆదాయం లభించేందన్నారు. అమెరికా తక్షణమే తన వాణిజ్య వ్యవస్థను మార్చుకోవాలన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లోనూ బాబు ప్రచారం

(మొదటి తరువాయి)

ఫిబ్రవరి 1వ తేదీన న్యూఢిల్లీలో తెలుగు వారు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులను మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలంటూ సీఎం చంద్రబాబు నాయుడును బీజేపీ అగ్రనాయకత్వం ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 5వ తేదీన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. దీంతో దేశ రాజధాని ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజు మధ్యాహ్నానికి తెలియనుంది. మరోవైపు గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సైతం సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మహారాష్ట్రలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. దీంతో బీజేపీ సీనియర్ నేత, మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ మరోసారి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం సీఎం చంద్రబాబుతో ప్రచారం నిర్వహించాలని భావించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలంటూ ఆయనను కోరింది. అదీకాక.. ఎన్డీయే కూటమిలో టీడీపీ, జనసేన పార్టీలు భాగస్వామ్య పార్టీలుగా ఉన్నాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లో తెలుగు ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటికే పలుమార్లు ఆమ్ ఆద్మీ పార్టీ వరుసగా గెలుపొందింది. దీంతో ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. అయితే గతేడాది ఢిల్లీ మద్యం కుంభకోణం మనీ లాండరింగ్ వ్యవహారంలో ఆయనను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో ఆయనను తీహాడ్ జైలుకు తరలించారు. దాదాపు కొన్ని నెలల పాటు ఆయన జైల్లో ఉన్నారు. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ కోర్టు మంజూరు చేసింది. ÷ూంతో బయటకు వచ్చిన కేజ్రీవాల్.. తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

## హైదరాబాద్‌లో మరో రెండు ఐటీ పార్కులు

(మొదటి తరువాయి)

ముందుకొస్తున్నాయని తెలిపారు. . వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి? నగర శివారుల్లో ఏయే ప్రాంతాలు ఇందుకు అనుకూలంగా ఉన్నాయో సంబంధిత యంత్రాంగం అధ్యయనం చేస్తోందని తెలిపారు. ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని, రవాణా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తామన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటి వరకు ప్రత్యేక పాలసీ అంటూ ఏదీ లేదని, దీని వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకే ప్రత్యేక పాలసీ రూపొందిం చాలని నిర్ణయించామని, పెట్టుబడితో పాటు కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తా మని శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో 100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీని సంతోషంగా ఆహ్వానిస్తున్నామని, ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. రాబోయే అయిదేళ్లలో ఈ సంస్థ 900 మందికి ఉపాధి అవకాశాలను కల్పించనుందని పేర్కొన్నారు.

## సంపాదకీయం

# అవార్డుల రాజకీయం !

గద్దర్ చుట్టూ కొత్త రాజకీయం మొదలయ్యింది. గద్దర్ నక్సలైట్ కనుక ఆయనక పద్మ అవార్డు ఎలా ఇస్తామన్నకేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలతో ఇప్పుడు సర్వత్రా చర్చలు..ఉప చర్చలు..విమర్శలు, ప్రతి విమర్శలు మొదలయ్యాయి. తాజాగా తెలంగాణ నుంచి ప్రముఖులు ఎవరికీ పద్మ అవార్డులు రాకపోవడం, దీనిపై సిఎం రేవంత్రెడ్డి తీవ్రంగా స్పందించడం..తిరిగి బండి సంజయ్ విమర్శలు చేయడం తో కథ మొదలయ్యింది. నిజానికిపద్మ అవార్డులే కాదు..ప్రతి ఒక్క విషయంపైనా ప్రజల్లో చర్చ జరగాలి. అనుయాయులకు నామినేటెడ్ రాజ్యసభ సభ్యత్వాలు, పద్మ అవార్డులు, భారతరత్నలు కూడా ఇచ్చేస్తున్నారు. అవార్డుకు ఎంపికైన వ్యక్తి అర్హుడా కాదా అన్నది చూడడం లేదు. గతంలో సచిన్ టెండుల్కర్‌కు భారతరత్న ఇచ్చారు. ఆయన దేశానికి ఏ రకంగా ఉపయోగ పడ్డాడో తెలియదు. తన సొంత కెరీర్, రికార్డుల కోసం మాత్రమే అతను క్రికెట్ ఆడాడు. సామాజికంగా బాధ్యతగా పెద్ద సేవలేవీ చేయలేదు. కానీ దేశానికి సేవ చేయడమే గాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో మూలస్తంభంగా నిలిచిన రతన్ టాటాకు మాత్రం మనం భారతరత్న ఇవ్వలేదు. ఆయన బతికి ఉన్నప్పుడే ఇచ్చివుంటే గౌరవించుకుని ఉన్నట్లుగా ఉండేది. పివి నరసింహారావుకు భారత రత్న ఇవ్వడంలో కాంగ్రెస్ చేసిన రాజకీయం అంతా ఇంతాకాదు. దేశాన్ని నిలబెట్టిన పివిని అవమానించిన కాంగ్రెస్, చివరకు భారతరత్న ఇవ్వకుండా మరింతగా అవమానిం చింది. అలాంటి కాంగ్రెస్ ఇప్పుడు రాజ్యాంగం పేరిట రాజకీయాలు చేస్తోంది. ఇక బిజెపి కూడా సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్‌ను రాజ్యసభకు పంపింది. అలాగే కాంగ్రెస్ తెలంగాణ నుంచి అభిషేక్ మనుసింఘ్వీని రాజ్యసభకు పంపింది. తెలంగాణ కోసం కొట్లాడిన ఎందరినో కాదని ఓ లాయర్‌కు అవకాశం ఇచ్చింది. ఎవరు అధికారంలో ఉన్నా నిజాయితీ లేకుండా పోయింది. అందుకు బిజెపి మినహాయింపు కాదని చెప్పాల్సిందే. ఇవన్నీ ఇలావుంటే తాజాగా పద్మ అవార్డుల పంచాయితీ వచ్చింది. తెలంగాణలో పద్మ అవార్డుల పంచాయితీ రచ్చ చేసింది. ఈ వ్యవహారంపై ఇటు కాంగ్రెస్..అటు బీజేపీ నేతలు తగ్గేదే లేదంటూ కౌంటర్లు విసురుతున్నారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానిది..ముమ్మాటికి వివక్షే అని కాంగ్రెస్ పార్టీ మండిపడుతోంది. అటు బీజేపీ మాత్రం..జాబితా పంపించినంత మాత్రాన అనర్హులకు అవార్డులు ఇవ్వాలా అంటూ ప్రశ్నిస్తోంది..? ఇలా.. రిపబ్లిక్‌డే ముగిసినా.. తెలంగాణలో పద్మ అవార్డులపై రాజకీయ రచ్చమాత్రం చల్లారడం లేదు. ఈ వ్యవహారంపై రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు ఐదు అవార్డులు వచ్చినప్పుడు తెలంగాణకు కనీసం నాలుగు అవార్డులు కూడా ఇవ్వక పోవడం వివక్ష కాదా అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. తెలంగాణ ప్రభుత్వ సిఫార్సులను కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరేటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు పేర్లు.. పద్మ అవార్డుల కోసం పంపించారు. వీరి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. కానీ వీరిలో ఏ ఒక్కరి పేరును కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదన్నారు.. ఈ విషయంలో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై కేంద్రానికి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. అయితే ఇందులో కనీసం చుక్కారామయ్య పేరును కూడా పరిశీలించకపోవడం, కవి అందెశ్రీ పేరును కూడా పరిశీలించకపోవడం దారుణంగానే చూడాలి. గద్దర విషయంలో కూడా బిజెపి అతిగా మాట్లాడడం మానితే మంచిది. గద్దరు ప్రజాకవి. నక్సలైట్ ఉద్యమం నుంచి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. అలా వచ్చిన వారిలో ప్రస్తుత మంత్రి సీతక్క కూడా ఉన్నారు. వారిని తక్కువ చేసి చూడడం, మాట్లాడడం మంచిది కాదు. పద్మ అవార్డుల విషయంలో జరిగిన వివక్ష క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. అయితే నక్సల్స్ భావజాలంతో ఎందరో బీజేపీ నేతలను చంపించిన గద్దర్‌లాంటి వ్యక్తులకు..పద్మ అవార్డులు ఎలా ఇస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. అలాంటి వ్యక్తులకు బరాబర్ అవార్డులు ఇవ్వమని స్పష్టం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం పంపించిన పేర్లను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్న బండి.. అర్హులైన వారికే పద్మ అవార్డులు వస్తాయని తేల్చిచెప్పారు. గద్దర్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. మాజీ నక్సలైట్లకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వొచ్చు కానీ.. పద్మ అవార్డులు ఇవ్వడానికి పనికి రారా? అని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ లాంటి వ్యక్తిని పద్మ అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా అని ప్రశ్నించారు. బీజేపీ భావజాలం ఉన్నవారికి మాత్రమే అవార్డులు ఇస్తారా?అని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ ప్రశ్నించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం గద్దర్ పోరాటం చేశారన్న చామల.. గద్దర్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ఖండించారు... బుద్దిస్ట్ మీకు మావోయిస్టుగానే కనబడ్డారా? అని ప్రశ్నించారు. గద్దర్‌లోని తెలంగాణ ఉద్యమకారుడు, దళిత ప్రజా ఉద్యమకారుడు కనిపించలేదా? అని నిలదీశారు. గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు వ్యక్తిగతమా.. పార్టీ విధానమా? చెప్పాలని డిమాండ్ చేశారు అద్దంకి. అయితే.. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు బండి సంజయ్. భావజాలం వేరు మావోయిస్టుగా చేయడం వేరన్న బండి.. మావోయిస్టులతో ఈటలకు సంబంధం లేదని చెప్పారు. ప్రభుత్వం ఇస్తామంటున్న గద్దర్ అవార్డులను బీజేపీ వాళ్లు తీసుకోరని స్పష్టం చేశారు. అటు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కూడా పద్మ అవార్డులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో సత్సంబంధాలు ఉన్న వారికే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిరంజీవికి ఇస్తే, ఇప్పుడు బీజేపీ బాలకృష్ణకి ఇచ్చిందని విమర్శించారు. గద్దర్‌కు, ఎల్టీటీఈకి పెద్దతేడా లేదంటూ మరో బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధానాలపై ఇప్పటికే మండిపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. తాజాగా యూజీసీ, పద్మ అవార్డుల అంశంలోనూ మోదీ సర్కారు తీరును తప్పుబడుతోంది. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అయితే అవార్డుల ఎంపిక ఖచ్చితంగ ఆపారదర్శకంగానే సాగాలి. అర్హులకే అవార్డులు కానీ, రాజ్యసభ సభ్యత్వాలు కానీ దక్కాలి. బిజెపి ఈ విసయంలో పారదర్శకంగా పనిచేస్తే మంచిది

# జనాభావృద్ధితో రాజకీయ అంతరాలు

సంతానం లేకపోతే వంశం అంతరించిపోతుందని గతంలో కొందరు ఆందోళన చెందేవారు. సంతానోత్పత్తి ఆగిపోతే దేశాలే అంతరించిపోతాయనే ఆందోళన ఇటీవల వినిపిస్తోంది. సంతానోత్పత్తి లేమితో అంతరించిపోయే ముప్పును ఎదుర్కొంటున్న దేశాల్లో దక్షిణ కొరియా ముందు పీఠిన ఉంది. ఆ తరువాత తైవాన్, జపాన్, ఇటలీ, స్పెయిన్ దేశాలున్నాయి. ప్రపంచంలో మరెన్నో దేశాలకూ ఇలాంటి ముప్పు పొంచి ఉందని జనాభా శాస్త్రవేత్తలు గణాంకాలు తీసి హెచ్చరిస్తున్నారు. జనాభా పెరుగుదల మీద మనలో అనేక తప్పుడు అభిప్రాయాలు కొనసాగుతున్నాయి. వీటికి పునాది థామస్ రాబర్ట్ మాల్థూస్ 1798లో 'జనాభా సూత్రం' అనే శీర్షికతో రాసిన ఒక వ్యాసం. మాల్థూస్‌ను జనాభా శాస్త్రవేత్తగా, ఆర్థికవేత్తగా పేర్కొంటారు గానీ ఆయన ప్రధానంగా మతగురువు. కొన్ని లక్షల మంది చనిపోయే విపత్తులు ఎందుకు సంభవిస్తున్నాయని అడిగే సందేహపరులను ధార్మికంగా సమాధానపరచడానికి ఆయనొక సిద్ధాంతాన్ని కనిపెట్టారు. ఆహారోత్పత్తి నిదానంగానూ, జనాభా వేగంగానూ పెరుగుతాయనేది ఆ సిద్ధాంత సారం అని అర్థశాస్త్రం విద్యార్థులు తొలి పాఠాల్లోనే చదివి ఉంటారు. భూమికి ఉన్న ఆహారోత్పత్తి సామర్థ్యం కన్నా మనుషుల సంతానోత్పత్తి సామర్థ్యం పెరిగిపోయినపుడు ఏర్పడే 'అదనపు జనాభా'ను తొలగించడానికి విపత్తులు సంభవిస్తాయి అన్నాడాయన. దీనినే మాల్థూస్ మహావిపత్తు సిద్ధాంతం అంటారు.మాల్థూస్ ఈ సూత్రీకరణ చేసే నాటికే ఇంగ్లండ్‌లో పారిశ్రామిక విప్లవం పుంజుకుంటోంది. ఆ పరిణామాల్ని ఆయన పట్టించుకోలేదు. కమ్యూనిస్టు సిద్ధాంతకర్తలయిన కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగిల్స్ మాత్రమేగాక, పెట్టుబడిదారీ వ్యవస్థను సమర్థించిన ఉపయోగితావాదులు, ఫలితవాదులు అయిన జాన్ స్టూవర్ట్ మిల్, విలియం గాడ్విన్ వంటి వారు సహితం మాల్థూస్ సిద్ధాంతాన్ని గట్టిగానే విమర్శించారు. కొన్ని వాస్తవాలను గమనించి మాల్థూస్ ఒక తర్కాన్ని రూపొందించాడు. కానీ, అవి సంపూర్ణ వాస్తవాలు కావని కొందరు తప్పుపట్టారు. మనిషికి జ్ఞానం, విజ్ఞానం రెండూ ఉంటాయి. జ్ఞానంతో సంతానోత్పత్తిని అదుపు చేసుకోగలడుబీ విజ్ఞానంతో ఆహారోత్పత్తిని పెంచగలడు అన్నవారూ ఉన్నారు. అవసరం



ఆవిష్కరణకు తల్లి వంటిది కనుక, ఆహార అవసరాల్ని కొత్త ఆవిష్కరణలతో మనిషి అధిగమిస్తాడని ఆశాభావాన్ని వ్యక్తం చేసినవారున్నారు. మానవజాతికి ఉన్న ఉత్పాదకశక్తి అపారమైనది. అవసరాన్ని బట్టి అది విజృంభిస్తుందన్నాడు ఏంగిల్స్. సమస్య, ఆహారోత్పత్తి జరక్కపోవడం కాదుబీ ఉత్పత్తి అయిన ఆహారాన్ని సమంగా పంపిణీ చేయకపోవడం అన్నాడు మార్క్స్. ఆయన అంతటితో ఆగలేదు. సంపద ఒకచోట పోగుపడడానికి మిగులు జనాభా ఒక అవసరమైన ఉత్పత్తి అవుతుందన్నాడు. 145 కోట్ల జనాభా అనేది ప్రపంచంలోనే అతి పెద్దది కావచ్చుగాక, మనందరికీ మూడు పూటలా తిండి పెట్టగల సామర్థ్యమున్న భూమి మనది. మనదేశంలో నిర్వహణ లోపం కారణంగా ఉత్పత్తి అయిన ఆహారధాన్యాల్లో 25 నుంచి 30 శాతం వృధా అయిపోతున్నాయి. పండ్లు, కూరగాయలు, ఆకుకూరల ఉత్పత్తిలో 50 శాతం కుళ్లిపోతున్నాయి. మన దేశం నుంచి ఆహారధాన్యాలు ఎన్ని లక్షల టన్నులు అక్రమంగా రవాణా అవుతున్నాయో ఇటీవల కొన్ని కేసులు బయటపడి కళ్ళు తెరిపించాయి. కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి ఆఫ్రికాకు బియ్యాన్ని దొంగరవాణా చేస్తున్న ఓడను అడ్డుకోవడం వాటిల్లో ఒకటి మాత్రమే. ఇంతటి అదనపు ఆహారోత్పత్తి ఉన్నప్పటికీ ప్రపంచంలో పౌష్ఠిక ఆహార లోపంతో బాధపడుతున్న ప్రజలు భారతదేశంలో ఎక్కువగా ఉన్నారని అంతర్జాతీయ నివేదికలు చెపుతున్నాయంటే లోపం ఎవరిదీ? పంటలదా? పంపిణీలదా? నిల్వ ఉంచడానికి తగిన గిడ్డంగులు లేక దేశమంతటా ఆహారధాన్యాలు ముక్కిపోతున్నాయని 2010లో అనేక వార్తలు వచ్చాయి. వాటి మీద స్పందించిన సుప్రీంకోర్టు ఆ ఏడాది ఆగస్టు 12న ఆ ఆహారధాన్యాలను అవసరమైన వారికి ఉచితంగా పంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఆగస్టు 19న కోర్టు ముందు హాజరైన అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి శరద్ పవార్, ప్రభుత్వం అనేక పథకాల ద్వారా పేదలకు సబ్సిడీ ధరకు ఆహారధాన్యాలను పంపిణీ చేస్తున్నదని విన్నవించుకున్నారు. దానితో సంతృప్తి చెందని కోర్టు ఆగస్టు 12 నాటి ఆదేశాలను పాటించి తీరాలని స్పష్టం చేసింది. జనాభాను నియంత్రించాలని ఐక్యరాజ్యసమితి 1968 మే 13 నాటి టెహ్రాన్ ప్రకటనలో తొలిసారిగా పేర్కొంది. అంతకు 16 ఏళ్ల ముందే 1952లో భారత ప్రభుత్వం కుటుంబ నియంత్రణ పథకాన్ని రూపొందించింది. ఏ కొత్త పథకానికి అయినా సరే మతం రంగు పులిమేయడానికి కొందరు సిద్ధంగా ఉంటారు. వాళ్ళు మనదేశానికి ప్రత్యేకం కావచ్చు. 'మనం ఇద్దరంబీ మనకు ఇద్దరు' అనే నినాదాన్ని వాళ్లు 'హమ్ పాంచ్, హమారే పచ్చీస్'గా మార్చి ముస్లిం విద్వేషాన్ని ప్రచారం చేశారు. మాల్థూస్ మాటల్ని దేశంలో హిందూ జనాభా నిదానంగానూ, ముస్లిం జనాభా వేగంగానూ పెరుగుతున్నాయన్నట్లు మార్చారు. సమీప భవిష్యత్తులో భారతదేశం ముస్లిం దేశంగా మారిపోతుందని భయపెట్టారు. ఈ పని చేసింది చిన్నాచితక వాళ్ళు కాదు. సాక్షాత్తు దేశాధినేతలు అయినవారే ఈ రకం ప్రచారానికి సారథ్యం వహించారు. ప్రపంచ గణాంకాల ప్రకారం జనాభాలో సగటున రెండు శాతం మంది ప్రతి ఏటా చనిపోతారు. ఆ లోటును భర్తీ చేయడానికి కనీసం 2.1 శాతం పిల్లలు ప్రతి ఏటా పుట్టాలి. అలా జరక్కపోతే ఏ దేశంలో అయినా సరే అనేక అనర్థాలు జరిగిపోతాయి. ఉత్పత్తి విరమణ చేసిన వృద్ధుల శాతం పెరిగిపోతుందిబీ ఉత్పత్తి చేయడానికి రంగప్రవేశం చేయాల్సిన కొత్త తరం పుటుక తగ్గిపోతుంది. దేశ జనాభా పెరుగుదలను స్త్రీల స్థూల సంతానోత్పత్తి సామర్థ్యంతో అంచనా వేస్తారు. స్త్రీలు జీవితకాలంలో సగటున ఎంతమందికి జన్మనిస్తున్నారు అనేది కొలమానం. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ఈ నివేదికల్ని రూపొందిస్తుంటుంది.

# కొలంబియా ధిక్కారం

ట్రంప్, అమెరికా రావడం నాకేమంత సంతోషాన్నిచ్చే విషయంకాదు. నిజానికి, కొంత విసుగు కూడా వస్తుంది. అయితే, కొన్ని నచ్చిన విషయాలు కూడా లేకపోలేదు. వాషింగ్టన్ నగరంలో నల్లజాతి ప్రజలు నివసించే ప్రాంతాలని సందర్శించడం నాకు అక్కడ ఇష్టం. అమెరికా రాజధాని నగరంలో బారికేడ్లతో నల్లజాతి ప్రజలు, లాటినో ప్రజల మధ్య ఘర్షణని నేను చూశాను. వారూ వీరూ ఏకం కావాల్సి ఉంది కాబట్టి, ఆ ఘర్షణ అర్థంలేనిది.కవి వాల్ట్ విట్మన్, వాగ్గేయకారుడు పాల్ సైమన్, మేధావి నోమ్ చామ్స్కీ, నవలా రచయిత హెన్రీ మిల్లర్ అభిమానిని నేను. నా రక్త సంబంధీకులైన శాకో, వాంజెట్టిలు అమెరికా చరిత్రలో చిరస్మరణీయులు. వాళ్ళ వారసత్వాన్ని నేను అనుసరిస్తాను. కార్మిక నాయకులు అయినందుకు వాళ్ళని అమెరికాలోని ఫాసిస్టులు మరణశిక్ష విధించి చంపేశారు. అలాంటి ఫాసిస్టులే మా దేశంలోనూ ఉన్నారు ట్రంప్, మీ దేశపు చమురు అంటే నాకు అసహ్యం. అది దురాశతో మానవాళికి చేటు కలిగిస్తుంది. నాకు జీర్ణాశయవ్యాధి ఉంది గనక తాగకూడదు. అయినా, ఏదో ఒకరోజు విస్కీ తాగుతూ, మనం దీని గురించి సూటిగా మాట్లాడుకోవచ్చు. అయినా, అది సాధ్యం కాదేమో. మీరు కొలంబియన్లని హీనజాతికి చెందినవాళ్ళని అనుకుంటూ ఉంటారు. మేము హీనులం కాదు. కొలంబియన్లు ఎవరూ హీనజాతీయులు కాదు. మీరు ఒక మొండి ఘటం కోసం చూస్తుంటే, ఆ వ్యక్తిని నేనే. ఇందులో వేరే మాట లేదు. మీ ఆర్థిక బలిమితోటి, మీ దురహంకారంతోనూ అల్లెండీ ప్రభుత్వాన్ని కూల్చినట్లు, నా ప్రభుత్వాన్ని కూడా కూల్చే కుట్రకి తెరదీయవచ్చు. కానీ, నేను నా విశ్వాసాలకి దృఢంగా కట్టుబడతాను. నేను చిత్రహింసలని ప్రతిఘటించాను. మిమ్మల్ని కూడా ఎదిరిస్తాను. మేము చాలామందిని భరించాం, మా స్వేచ్ఛని సాధించుకున్నాం. కొలంబియాలో స్వేచ్ఛాప్రియులు ఉండాలని నేను కోరుకుంటాను. మీరు కలిసిరాకపోతే, నేను ఇతర దేశాలవైపు చూస్తాను. కొలంబియా ప్రపంచం మధ్యలో ఉంది. ఇది పసుపుపచ్చ సీతాకోకచిలుకల దేశం, ఔరెలియానో బెందియా వంటి సేనానాయకుల దేశం. ఆ పరంపరకు చెందివాడినే నేను. బహుశా



ఆఖరువాడినేమో మీరు నన్ను హత్య చేయవచ్చు. కానీ, నేను నా జనంలో జీవించి ఉంటాను. మేము అమెరికా దేశాలలో మీకంటే ముందునుంచే జీవిస్తూ ఉండిన జనాలం. గాలీ, పర్వతాలూ, కరీబియన్ సముద్రమూ, స్వేచ్ఛా కలగలిసి ఊపిరిపోసుకున్న ప్రజలం మేము. మీకు మా స్వేచ్ఛ అంటే నచ్చదు. సరే. నేను శ్వేతజాతికి చెందిన బానిస యజమానులతో కరచాలనం చేయబోను. శ్వేతజాతికి చెందిన స్వేచ్ఛాప్రియులతోటీ, అబ్రహాం లింకన్ వారసులతోటీ, అమెరికాలోని నల్ల రైతులు, శ్వేతజాతి రైతులతోటీ చేయి కలుపుతాను. కోవిడ్ నుంచి బతికి బట్టకట్టాక, ఇటలీ టుస్కనీ పర్వతాల అవతల యుద్ధరంగాన్ని చేరుకున్న తర్వాత వాళ్ళ సమాధుల దగ్గర నేను కన్నీరు కార్చాను, ప్రార్థనలు చేశాను. అమెరికా అంటే, నా దృష్టిలో వాళ్ళు మాత్రమే. వాళ్ళకే నేను తల వంచుతాను. మరెవ్వరికీ కాదు. దేశాధిపతీ, నన్ను పడగొట్టు. అమెరికా దేశాల ప్రజలూ, మానవాళీ స్పందిస్తారు. కొలంబియా ఇక ఉత్తర దిశవైపు చూడదు. ప్రపంచం వైపు చూస్తుంది. కొర్డోబా ఖలీఫా నాగరికతలో మా మూలాలు ఉన్నాయి. రిపబ్లిక్‌ని ఏర్పాటుచేసిన మధ్యధరా ప్రాంత రోమన్ లాటిన్ జనాలలోనూ, ప్రజాస్వామ్యాన్ని స్థాపించిన ఏథెన్స్ జనాలలోనూ మా మూలాలు ఉన్నాయి. మీరు ఇక్కడికి బానిసలుగా కొనితెచ్చిన నల్ల జాతీయుల ప్రతిఘటనా స్ఫూర్తి మా రక్తంలో ప్రవహిస్తుంది. వాషింగ్టన్ నగరం నిర్మాణమయినదానికంటే ముందే, అమెరికా దేశాలన్నిటిలో స్వేచ్ఛాయుతంగా పరిఢవిల్లిన ప్రాంతం కొలంబియా. అక్కడ, ఆ నల్లజాతి ప్రజల ఆఫ్రికా గీతాలలో నేను సేదదీరుతూ ఉంటాను ఈజిప్షియన్ ఫారోల కాలంలోనే హస్తకళలు వికసించి, చిరిబికెట్ తొలి చిత్రకారులు నడయాడిన నేల మాది. మీరు మమ్మల్ని ఎప్పటికీ శాసించలేరు. స్వేచ్ఛ కోసం గర్జించి, సైమన్ బొలివర్ నాయకుడై కాపాడిన సీమ మాది. మా ప్రజలు కొంచెం భయస్తులు, సిగ్గరులు, అమాయకులు, దయగల మనుషులు. మా నుంచి మీరు దౌర్జన్యంగా లాక్కున్న పనామా కాలువని తిరిగి ఎలా స్వాధీనం చేసుకోవాలో మా జనాలకు తెలుసు. ఒకనాడు కొలంబియాగా, ఇప్పడు పనామాలో భాగంగా కొనసాగుతున్న బొకాస్ డెల్ టోరో ప్రాంతంలో మీరు హతమార్చిన రెండువందల మంది లాటిన్ అమెరికా యోధులు అక్కడే విశ్రమిస్తున్నారు. నేను ధిక్కార పతాకాన్ని ఎగరవేస్తున్నాను. నేను ఒంటరిగానే నిలబడినా, మా పూర్వీకుడు గైటాన్ చెప్పినట్లు ఈ జెండా లాటిన్ అమెరికన్ ఆత్మగౌరవంతో తలెత్తుకుని సగర్వంగా నిలబడుతుంది. అమెరికా దేశాధిపతీ, మీ పూర్వీకులు అమెరికాకి వలస వచ్చిన మనుషులు. మీ దిగ్బంధం మమ్మల్ని భయపెట్టబోదు. కొలంబియా అందమైన దేశం మాత్రమే కాదు, అది భూమికి మధ్యలో, ప్రపంచపు హృదయమై వుంది ఈ రోజు నుంచి కొలంబియా ప్రపంచానికి తలుపులు తెరుస్తుంది. చేతులు చాచి అందరినీ ఆహ్వానిస్తున్నది. మేము స్వేచ్ఛ, జీవితం, మానవతా నిర్మాతలం. మా శ్రమ ఫలితంగా అమెరికాలో ప్రవేశించే వస్తువుల పైన మీరు 50శాతం సుంకం విధించబోతున్నారని తెలిసింది. మేమూ అదే పని చేస్తాము. మా ప్రజలు ఇక మొక్కజొన్న పండిస్తారు. మొక్కజొన్న పంటని కనిపెట్టింది కొలంబియాలోనే. మా ప్రజలు మొక్కజొన్నతో ప్రపంచం కడుపునింపుతారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# తెలంగాణ రాష్ట్రంలో నేనే క్రీడామంత్రిని అయితే

**-మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు,**
**-మాజీ జాతీయ సీనియర్ ఖోఖో అథ్లెటిక్ క్రీడాకారుడు**
**-లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం ఉపోద్ఘాతం...**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**

తాను క్రీడల శాఖ మంత్రిని అయితే ఏ విధంగా చేస్తానో మనసులోని భావాలను ఓ పత్రిక ప్రకటన ద్వారా వెల్లడించారు.మొట్ట మొదటగా వ్యాయామ విద్య కు మరియు సాంకేతిక క్రీడా శిక్షణకు ఉన్న తేడాను తెలుసుకుంటానన్నారు.ఏ ఏ క్రీడలకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సహకారం అందించాలో తెలుసుకుంటానని వివరించారు.స్వయం ప్రతిపత్తి కలిగినటువంటి క్రీడా సంఘాలకు ప్రభుత్వ భూములు కేటాయించకూడదు అనేటటువంటి విషయాన్ని గ్రహించి అటువైపు దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.
అసలు ఏ రకమైనటువంటి పోటీలకు గుర్తింపు ఉంటుంది ఎటువంటి పోటీలకు గుర్తింపు ఉండదో తెలుసుకొని సహకారం అందిస్తానని తన మనోగతాన్ని వెల్లడించారు.అసలు తెలంగాణలో ప్రస్తుతం క్రీడారంగ పరిస్థితి ఎలా ఉందని సమీక్ష నిర్వహిస్తానని సంకల్పించారు.వివిధ కేటగిరీలలో పనిచేసే ఉద్యోగస్తులతో సమీక్ష నిర్వహించి ప్రస్తుతం ఉన్న సమస్యలు ఆ సమస్యలను తీర్చుకోవడానికి కావలసిన మార్గాలను గురించి ఆలోచిస్తానని ఆకాంక్షించారు.
2009 నుండి ఒక్క రూపాయి కూడా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలకు ఇవ్వకుండా అసలు జిల్లాలలో క్రీడా రంగానికి సంబంధించిన కార్యక్రమాలు ఎలా గత 15 ఏళ్ల నుండి నడుస్తున్నాయి అని ఆరా తీసి అటు వైపుగా పనిచేస్తానన్నారు. రెండు అంకెలు లేని బడ్జెట్ కేటాయింపులు ఉన్న కాలంలోనే, కచ్చితంగా ఫస్ట్ తారీకున ఇచ్చే జీతాలను ఎందుకు ఇవ్వలేకపోతున్నానని గమనించి సమస్యలకు పరిష్కారం వెతుకుతానని వెల్లడించారు.అసలు క్రీడారంగంలో ఏ ఏ క్రీడలకు మనం పెద్దపీట వేయవచ్చు ఒలంపిక్స్ లో మెడల్ సాధించాలంటే ఎటువంటి ప్రణాళికను తయారు చేయాలని ఆలోచిస్తానని స్పష్టం చేశారు.ఎటువంటి ప్రణాళిక అయితే తెలంగాణ రాష్ట్రానికి ఉపయోగపడుతుంద నేటటువంటి ఆలోచన కోసం సంబంధిత క్రీడాశిక్షకులతో సమీక్షలు నిర్వహిస్తానని చెప్పారు.
అన్నింటికన్నా ముఖ్యంగా క్రీడలతో సంబంధం లేనటువంటి వారిని తీసుకొని వచ్చి జిల్లా అధికారులుగా మరియు వివిధ ముఖ్యమైన కుర్చీలలో కూర్చోబెట్టే విధంగా ఉన్నటువంటి రూల్స్ ని వెంటనే రద్దుచేసి కేవలం గవర్నమెంట్ నియమ నిబంధనలకు లోబడి మాత్రమే అర్హత కలిగినటువంటి వ్యక్తులను ఆయా కుర్చీలలో కూర్చోబెడతాను... ఎందుకంటే క్రీడారంగం సంపూర్ణంగా టెక్నికల్ గా పరిపాలించ వలసినటువంటి శాఖ .... ఎవరంటే వారు వచ్చి ఈ టెక్నికల్ పోస్ట్ లలో కూర్చోవడానికి వీలు లేదని గ్రహించి క్రీడా స్ఫూర్తిని చాటుతానని చెప్పారు.




అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులను సరియైన ప్రణాళికల ద్వారా క్రీడా రంగానికి మాత్రమే ఉపయోగపడేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటానని వెల్లడించారు. సరియైన క్రీడా పాలసీ రావాలంటే సంబంధిత క్రీడా శిక్షకులతో క్రీడా అధికారులతో సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి ఏ తరహా పాలసీ తీసుకొని వస్తే ప్రస్తుతం తెలంగాణ క్రీడారంగంలో ఉన్నటువంటి క్రీడాకారులకు ఉపయోగపడుతుందో ఆలోచించి సరి అయిన నిర్ణయం తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. అన్నింటికన్నా ముఖ్యమైనటువంటి విషయం క్రీడారంగం రాణించాలంటే అసలు మనకు ఉన్నటువంటి బాధ్యతలు ఏంటో తెలుసుకుని ఆ వైపుగా పయనిస్తానని చెప్పారు. ఆర్థిక వనరుల కి సంబంధించిన ఏపీ జీవోలు మనకు ఉపయోగకరము వాటి ద్వారా రావలసినటువంటి కంట్రిబ్యూషన్స్ అన్నీ కూడా తప్పక నేను (ఎస్ ఏ టి జి) కి అందేలా చూస్తానని స్పష్టం చేశారు. ఇంజనీర్ ఎంత పెద్ద చదువులు చదివినా, బిల్డింగ్ కట్టే టైం కి సంబంధిత మేస్త్రీని పిలిచి మాత్రమే ప్లానింగ్ ని నిర్ధారించుకుంటాడు అలాగే ప్రభుత్వం ఎన్ని ప్రణాళికలు చేసినా, అవి సంబంధిత సాంకేతిక నిష్ణాతులతో చర్చించి ప్లాన్ చేసినప్పుడు మాత్రమే విజయవంతమవుతాయని గ్రహించి ముందుకెళ్తానన్నారు. క్రీడారంగం అనేది కేవలం సంబంధిత సాంకేతిక నియమ నిబంధనలకు లోబడి మాత్రమే నడపాలని ఒకవేళ అవి విస్మరిస్తే క్రీడారంగం మొత్తం అధోగతి పాలవుతుందని తెలుసుకుని మెరుగులు దిద్దే ఎందుకు శాయ శక్తుల కష్టపడతానని చెప్పారు.నేల విడిచి సాము చేయకుండా మన భారత దేశంలో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన క్రీడా ప్రాధికార సంస్థల కన్నా మొట్టమొదటి స్థానంలో (ఎస్ ఏ టి జి) ని నిలబెట్టడానికి మొట్టమొదటగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటానని వివరించారు.
క్రీడా యూనివర్సిటీ ద్వారా ఇప్పటికే ఎన్నో యూనివర్సిటీలలో ఉన్నటువంటి వ్యాయామ విద్య కోర్సులు కాకుండా అడ్వాన్స్ కోచింగ్ ఇవ్వడానికి అవసరమైనటువంటి (ఎస్ ఏ ఐ) లో ఉన్న డిప్లమాస్ ని ఈ యూనివర్సిటీ ద్వారా అందించేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటానన్నారు.ఇప్పటికే ఈ వ్యాయామ విద్యను అభ్యసించినటువంటి నిరుద్యోగులు మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని లక్షలలో ఉన్నారని గమనించి జాబితా తయారు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటానని చెప్పారు.ఇప్పటికిప్పుడు కోచ్ ల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చిన పట్టుమని 100 మంది కోచ్ లు కూడా తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో లేరనేటటువంటి విషయాన్ని గ్రహిస్తానన్నారు. ఇటువంటి పరిస్థితికి కారణం క్రీడారంగం యొక్క విలువలని ప్రాముఖ్యతను గుర్తించకుండా మరియు గత 32 సంవత్సరాల నుండి ఉన్నటువంటి కోచ్ విషయంలో న్యాయం జరగకపోవడం వల్ల యువత ఈ కోచింగ్ ప్రొఫెషన్ వైపు విముఖత వ్యక్తపరుస్తున్నారని గ్రహించి ముందుకు సాగుతానన్నారు.క్రీడారంగంలో మన తెలంగాణ రాష్ట్రం పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు ఎదగాలని ఆలోచిస్తానే తప్పించి పక్క రాష్ట్రాలు లేదా దేశాల వారి ద్వారా మన రాష్ట్రాల్లో క్రీడల అభివృద్ధి చెందితే అది కేవలం టెంపరరీ ప్రణాళికనే అవుతుంది అని గ్రహిస్తానని తెలిపారు. క్రీడాకారులకు వచ్చే సమస్యలను తీర్చడంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ముందు నిలబడేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. సాంకేతికమైనటువంటి కోచింగ్ ఇవ్వడమే కాకుండా తర్ఫీదు పొందిన క్రీడాకారులు వివిధ కాంపిటీషన్స్ లో పాల్గొనడానికి వెళ్లడానికి అవసరమైన ప్రతి ఒక్క సహకారాన్ని ఇవ్వడం రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థదని గమనించి అభ్యర్థిస్తానన్నారు.అవసరమైతే క్రీడాకారుల భవిష్యత్తుకు అడ్డంకులుగా ఉన్నటువంటి క్రీడా అసోసియేషన్ లను సరి చేసే బాధ్యతను కూడా తీసుకుంటానని గుర్తు చేశారు.రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ యొక్క ముఖ్య బాధ్యత మన తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి వారికి సరైనటువంటి క్రీడా భవిష్యత్తును ఎలా తేగలననే తపనను నాలో అభివృద్ధి చేసుకుంటానని తెలిపారు.ఎన్నో సంవత్సరాల నుండి సమస్యల వలయంలో ఉన్నటువంటి కోచ్ ల దీనస్థితికి కారణం ఎవరని గమనించి వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు.ఇప్పటికీ బస్ చార్జీలు లేక వివిధ సెలక్షన్స్ కి పార్టిసిపేట్ కాలేనటువంటి ప్రతిభ కలిగిన క్రీడాకారులకు చేయూత ఎలా ఇవ్వాలో ఆలోచన చేసి సాయం అందించేందుకు అందరి సహకారం కోరుతానన్నారు.(ఎస్ సి ఏ టీజీ) లో ఉన్న పరిపాలన ను ప్రక్షాళన చేసి పడిపోతున్న క్రీడా విలువలను కాపాడుకోవడానికి కావలసిన గట్టి పునాదులను ఏర్పాటు చేస్తానన్నారు.అన్నింటికన్నా ముఖ్యం క్రీడారంగమనేది కేవలం టైంపాస్ కోసం మాత్రమే కాదు ఒక క్రమశిక్షణ కలిగినటువంటి ఆరోగ్యకరమైనటువంటి సమాజాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుందని అందరి మనసుల్లోకి ఎక్కేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.క్రీడారంగానికి వెన్నె ముకలు క్రీడా శిక్షకులే అనే అంశాన్ని గ్రహిస్తానని తెలిపారు.ఇప్పటివరకు ప్రపంచ స్థాయిలో భారతదేశానికి వన్నె తెచ్చినటువంటి వ్యక్తులలో క్రీడాకారులు ప్రథమంలో ఉన్నారని గ్రహించి ఈ క్రీడారంగా అభివృద్ధికి అహర్నిశలు పాటుపడేలా ఉన్న వనరులతో క్రీడా రంగానికి ఊపిరి పోసేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటానని తన మనోగతాన్ని వెల్లడించారు.

# మంత్రి కొండ సురేఖను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు /నర్సింహులపేట జనవరి 28**

ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు నర్సింహులపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ఆధ్వర్యంలో నర్సింహుల పేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ గురించి మంగళవారం వరంగల్లో అ టవి శాఖదేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి. పిఏ సిఎస్ డైరెక్టర్ పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి. వేముల విజయపాల్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**ఎస్ ఐ మాలోత్ సురేష్**




**తరంగాలు జనవరి 28 నర్సింహులపేట**

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ ఐ ఎం సురేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద నాగారం గ్రామ ఉన్నత పాఠశాలలో పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయి అన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఎక్కడైనా పాఠశాలలు కళాశాలల సమీపంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు బైక్ ర్యాలీ



**-ట్రాఫిక్ నియమాలు పాటించండి ప్రమాదాలను నివారించండి**
**-మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్. ఐపీఎస్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రు సెంటర్ మీదిగా అండర్ బ్రిడ్జి, మదర్ తెరెస్సా బొమ్మ, బస్ స్టాండ్ రోడ్డు, నర్సంపేట బైపాస్, వైస్సార్ బొమ్మ, మునిసిపల్ ఆఫస్ నుండి తిరిగి టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించి బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నందునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రతా వారోత్సవాల నుంచి మాసోత్సవాలుగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల కారణంగా నష్టపోతున్న వారిలో 60 నుంచి 70 శాతం యువతే ఉన్నారని చెప్పారు. కాబట్టి రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల కుటుంబానికి కలిగే నష్టాన్ని ఎవరు పూడ్చలేరని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. జిల్లాను యాక్సిడెంట్స్ ఫ్రీగా మార్చడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇటీవల కాలంలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామన్నారు.




రాష్ డ్రైవింగ్ చేసి కష్టాల పాలవకుండా బాధ్యతగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని చెప్పారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించాలని, గుర్తు చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిరోజు రోడ్డు భద్రతపై కొంత అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ డ్రైవింగ్ కారణంగా జీవితాలను నాశనం చేసుకోకుండా, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణం స్పందించి సహాయం చేస్తున్న శ్రీనివాస్ అనే యువకుడిని సన్మానం చేసి హెల్మెట్ ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సరవయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, బయ్యారం సీఐ రవి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,ఇన్స్పెక్టర్ శంకర్,ఇతర అధికారులు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భార్యను కడతేర్చిన భర్త

**-అనుమానం పెనుభూతమై పచ్చని కాపురంలో చిచ్చు**



**కేసముద్రం,జనవరి 28, (తరంగాలు)**

అనుమానం పెనుభూతం అయ్యి చివరకు కట్టుకున్న భార్యను కడతేర్చే వరకు వచ్చింది. కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటగిరి గ్రామానికి చెందిన వాంకుడోత్ రఘు (45) జెసిబి డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.గత కొన్ని రోజులుగా తన భార్య అయిన సుగుణ పై అనుమానంతో గొడవలు పడుతూ ఇదే క్రమంలో తేది :25-01-2025 రోజున మధ్యాహ్నం అందాద 01.00 గంటల సమయంలో రఘు తన భార్య సుగుణ తో గొడవ పడి క్షణికావేశంలో కర్రతోని తన భార్య తల పై కొట్టి,కూరగాయలు కోసుకునే కత్తి తో పొట్టలో పోడిచాడు. చికిత్స నిమిత్తం సుగుణను వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మరణించడం జరిగిందని ఎస్సై తెలిపారు.మృతురాలు యొక్క తండ్రి గూడూరు మండలం చిన్న ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కునుసోత్ హట్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నమోదు తెలిపారు.

# కేసముద్రం మున్సిపల్ కమిషనర్ గా కె.ప్రసన్న రాణి బాధ్యతలు స్వీకరణ



**కేసముద్రం, జనవరి 28, (తరంగాలు)**
నూతనంగా మున్సిపాలిటీగా అవతరించిన కేసముద్రం కు కమిషనర్ గా వరంగల్ జిల్లాలో మున్సిపల్ ఉప కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి కే. ప్రసన్న రాణి ని కి కేసముద్రం మున్సిపల్ కమిషనర్ గా పూర్తి బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది.కాగా మంగళవారం కేసముద్రంలో కమిషనర్ గా ప్రసన్న రాణి బాధ్యతలు స్వీకరించింది.ఈ సందర్భంగా అధికారులు,ప్రజా ప్రతినిధులు నూతన కమిషనర్ ను సాధరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన కమిషనర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కేసముద్రానికి కమిషనర్ గా రావడం ఆనందంగా ఉందని,మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# కమిషనర్ ప్రసన్న రాణి ని మర్యాదపూర్వకంగా కలిసిన గంట సంజీవరెడ్డి



**కేసముద్రం, జనవరి 28, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపల్ నూతన కమిషనర్ ప్రసన్న రాణి ని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి,శాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ ని అభివృద్ధి పదంలో నడిపించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ధన్నసరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,పిసిసి సభ్యులు దశ్రు నాయక్,ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న ,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, చిలువేరు సమ్మయ్య గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్స్ వసంత రావు,ఓలం రమేష్,ఎండీ అయిబ్ ఖాన్,ఓలం మురళి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,కళ్లెం శ్రీనివాస్,సమ సుధాకర్,ఎండీ తాజోద్దీన్,తరాల సుధాకర్, ఎలేందర్, ఎండీ రషీద్ ఖాన్,ఎండీ నయీం, ఎండీ నవాజ్,ప్రభు, అల్లం నిరంజన్,దాస్యం లక్ష్మణ్,బన్నిశెట్టి వెంకటేష్,సామల నరసయ్య,తోట సుధాకర్,రాము,ఉప్పల్య, శేఖర్ రెడ్డి,కుమార్, రామచందర్, తోట అఖిల్, ఎండి సమీర్, హరి కృష్ణ,అభి,పని, ఎండి నూరొద్దిన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# వరుస చోరీ సంఘటనలతో హడలిపోతున్న మండల ప్రజలు

**తరంగాలు జనవరి 28 నర్సింహుల పేట**




మండలంలోని నరసింహ పురం బంజర గ్రామపంచాయతీ పరిధిలోని పత్నితండాలో సోమవారం రోజున చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్ కథనం ప్రకారం, పత్ని తండాకు చెందిన గుగులోతు రామారావు వ్యవసాయ పనుల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి తన చేను దగ్గరికి వెళ్ళగా ఇంట్లో ఎవరు లేని సమయంలో దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోని 2,33,000/- రూపాయలు అపహరించు కపోయారని, గుగులోతు రామారావు ఫిర్యాదు చేయగా సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు

# ప్రజల ఆదరణ సహకారం మరువలేనిది




-రెండుసార్లు తనను తన భర్తను గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటాము
-ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసాము
-అవినీతి అక్రమాలు లంచాలు సెటిల్ మెంట్స్ కుతావు లేకుండా పాలన అందించాం
-కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచా
-వార్డుతోపాటు కొత్తగూడెం మున్సిపల్ ప్రజా సమస్యల పరిష్కారం సమగ్ర అభివృద్ధి కోసం పోరాడము
-అభినందన సభలో పదవ వార్డు మాజీ కౌన్సిలర్లు మునిగడప పద్మ వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 28(తరంగాలు):**
ప్రజల ఆదరణ సహకారం మరువలేనిదని పదవ వార్డు మాజీ కౌన్సిలర్లు మునిగడప పద్మ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రెండుసార్లు తనను తన భర్తను గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు వివరించారు. అవినీతి అక్రమాలు లంచాలు సెటిల్ మెంట్స్ కుతావు లేకుండా పాలన అందించామని చెప్పారు.కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి వార్డుతోపాటు కొత్తగూడెం మున్సిపల్ ప్రజా సమస్యల పరిష్కారం సమగ్ర అభివృద్ధి కోసం పోరాడినట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్స్ గా వార్డు అభివృద్ధికి సాధించిన పనుల వివరాలను తెలియజేశారు. వార్డులో నడవడానికి వీలులేని కొన్ని ప్రధాన గల్లీలో రోడ్లు వేయించి వార్డు ప్రజలకు అందించడం జరిగిందన్నారు. రెండుసార్లు జరిగిన పట్టణ ప్రగతిలో వార్డులో ని సబ్ జైల్ శిథిలావస్థలో అంటే అందులో పందులు ఆవులు చనిపోతూ ఆ ప్రాంత వాసులకు అసౌకర్యంగా ఉన్న సబ్ జైల్ శిథిలావస్థ భవనాన్ని అప్పటి ఎమ్మెల్యే వనమా కలెక్టర్ సహకారంతో సబ్ జైల్ ప్రాంగణాన్ని తొలగించి ఆ ప్రాంతంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కోటి వృక్షాక్షణ మొక్కలు నాటించి ఆ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. బర్మా క్యాంపులో పెద్ద పెద్ద చెట్లతో అడవి లాగ ఉండి కొండచిలువలు పాములతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతుంటే ఆ ప్రాంతంలోని చెట్లను తొలగించి అక్కడి ప్రజలు వివాహాది శుభకార్యాలు చేసుకునేటట్టు ఆ ప్రాంత స్థలాన్ని తీసుకొచ్చి వారికి అందించడం జరిగిందన్నారు. వార్డు ప్రజలకు చిన్న చిన్న ఫంక్షన్లకు డ్వాక్రా మహిళ సంఘాల సమావేశాలకు ఉపయోగ కోసం 50 లక్షల నిధులు సాధించి సబ్ జైల్ ఏరియాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా అందించాలని పోరాడుతూనే వార్డులో ఇందిరమ్మ కాలనీలో పవర్ బోర్ వేయించి వాడకంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. రెండు మంజూరు చేయించి వేయించేందుకు సిద్ధంగా ఉంచాము అలాగే నాగయ్య గడ్డ మూడు గల్లీలలో పైప్ లైన్ లేని ప్రాంతంలో కిన్నెరసాని పైప్ లైన్ వేయించి పబ్లిక్ టాపులు వేసి మంచినీటిని అందించడం జరిగిందన్నారు. సబ్ జైల్ ప్రాంగణంలో కోటి వృక్షానాలో వేసిన పవర్ బోరుకు రెండు గల్లీలకు పైప్ లైన్ వేయించి పబ్లిక్ టాపులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వార్డులో కరెంటు సమస్యల పరిష్కారానికి కరెంటు పోల్స్ తీగలు లైట్లు వేయించడం నాలుగు ట్రాన్స్ ఫార్మర్స్ఏర్పాటు చేసి లోవోల్టేజి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. 30 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు 20 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు ప్రస్తుత ప్రజాపాలనలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు రేషన్ కార్డులు ఇప్పించుట కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు.గతంలో వస్తున్న 250 ఆసరా పింఛన్లు కాకుండా మరో 58 మందికి కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేపించడం జరిగిందన్నారు. ఇంకా మిగిలి ఉన్న ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పింఛన్లు ఇప్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పదవి ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనుల సాధన కోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నా శక్తి వంచన లేకుండా ప్రజలకు అండగా ఉంటానని అదేవిధంగా అందరి ప్రేమ ఆప్యాయతలు ఆదరణ ఎప్పటిలాగే ఉండాలని మాజీ కౌన్సిలర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలల ఆకస్మిక తనిఖీ




-అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి
-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**
మంగళవారం కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా పరిషత్ నేరడ, చిన్న గూడూరు, కేజీబీవీ నేరడ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించినారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉత్తమమైన ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులని,ఉత్తేజపరిచినారు విద్యార్థులు కేవలం పాస్ వరకే కాకుండా ఉన్నతమైనటువంటి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు వంటగది, ఆహార పదార్థాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించినారు. పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో తీసుకోవలసిన కోర్సుల గురించి కూడా వారికి క్యారియర్ గైడెన్స్ ని అందజేయాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కోరారు.ప్రభుత్వం వసతి గృహాల్లో అమలు చేస్తున్న మెనో చాట్ ప్రకారం ఖచ్చతంగా పాటించాలని, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, మంచి పోషకాహారం అందించాలని, నేరడ గ్రామం కురవి మండలం, చిన్నగూడురు మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలిక వసతి గృహం పరిసరాలను, విద్యార్థినీలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం చిన్నగుడురు మండల కేంద్ర హైస్కూల్లోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు, కచ్చితంగా మెనూ పాటించాలని, పదవతరగతి విద్యార్థుల రోజువారి గ్రాండ్ టెస్టుల ఉత్తీర్ణతను పరిశీలించారు. ఉత్తీర్ణత శాతం ఇంకా పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు, పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పగిడిపల్లి లలిత, స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, ఉపాధ్యాయులు, వసతి గృహ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**జఫర్గడ్ ప్రతినిధి,జనవరి 28, (తరంగాలు):**
మండలంలోని తిడుగు గ్రామానికి చెందిన తీగల రాజు వయసు 44 సంవత్సరాలు యాదవ కులానికి చెందిన అతను వ్యవసాయ పనులు నిమిత్తం కోసం కొన్న ద్విచక్ర వాహనం నంబర్ టిఎస్ 27 6921గల స్పెండర్ ప్లస్ ఉండేది. రోజువారి పనుల కోసం దీనిని వాడుతూ ఉండేవాడు. అయితే 27- 1 -2025 రోజున రాత్రి 9 :30గంటల సమయంలో రోజువారిల నే తన ఇంటి ఆవరణలో పార్క్ చేసి ఇంట్లోకి వెళ్లి పడుకున్నాను. 28 -1-2025 రోజున ఉదయం ఆరు గంటల సమయంలో నేను నిద్ర లేచి బయటకు వచ్చి చూడగా రాత్రి నేను పార్కు చేసిన స్థలంలో ఉండాల్సిన నా యొక్క బండి కనబడలేదు.ఇంట్లో వారిని విచారించుకొని చుట్టుపక్కల వారిని అడగగా ఎవరు కూడా తమకు తెలియదు అని చెప్పడంతో నా బండిని రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగ లిచ్చినట్లుగా భావించి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం జరిగింది. విచారణ చేసి నాకు న్యాయం చేయాలని ఎస్ఐని కోరడం జరిగింది. ఆ ద్విచక్ర వాహనం విలువ అన్నాడా 20,000 వరకు ఉంట్టుంది. ఎస్సై రామ్ చరణ్ నాయక్ కేసు నమోదు చేసుకుని ద్విచక్ర వాహనాన్ని దొంగలించిన వారిని వెతికి పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# యూరియాను బ్లాక్ లో అమ్మితే ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దు చేస్తాం




**-యూరియాకు కృత్రిమ కొరత సృష్టించవద్దు**
**-జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు**

అవసరమైనంత మేర యూరియా జిల్లాలో అందుబాటులో ఉంది-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లాలో ఫర్టిలైజర్ షాపుల దుకాణాల యజమానులు యూరియాకు కృత్రిమ కోరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు.మంగళవారం ఆమె కనగల్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎవరైనా ఫర్టిలైజర్ దుకాణదారులు యూరియాను బ్లాక్ లో విక్రయించినట్లయితే ఆ షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు .రైతులు సాగు చేస్తున్న భూముల వివరాల ఆధారంగా ఏ పంటకు ఎంత యూరియా అవసరమో అంతమేరకు సరఫరా చేయాలని చెప్పారు. యూరియా సరఫరా విషయంలో వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు గట్టి నిఘా ఉంచాలని, ఫర్టిలైజర్ దుకాణాలను తరచు తనిఖీ చేయాలని ఆమె ఆదేశించారు. ఫర్టిలైజర్ దుకాణాదారులు వారి వద్ద ఉన్న యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు ప్రదర్శించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఎక్కడైనా యూరియాకు సమస్యలు ఉన్నట్లు తెలిస్తే జిల్లా వ్యవసాయ అధికారి లేదా ఆయా మండలాల వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె రైతులకు సూచించారు. నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతలేదని, అవసరమైనమేర యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కనగల్ ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా నిల్వలను, సరఫరా వివరాలను కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో పరిశీలించారు.జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ, నల్గొండ.

# ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారి పట్ల కఠినంగా ఉండాలి





**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ ప్రతినిధి,28జనవరి, తరంగాలు :**
ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు.నెలవారి సమీక్షలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.డిసిపి లు ఏ. ఎస్పీ ,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు, అస్తి నేరాలు,పోక్సో కేసులు, మిస్సింగ్,గంజాయి,రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు,కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది సమన్వయంతో పనిచేసి కొద్ది వరకు నేరాలను నియంత్రించగలిగామని. ఇదే స్ఫూర్తితో గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిద్దామని, బాధ్యాయుతంగా పనిచేయాలని, నేరాలను కట్టడి కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలని. మహిళలకు సంబందించే వచ్చే కేసుల పట్ల అధికారులు తక్షణమే స్పందించాలని పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా, రవీందర్, ఏ.ఎస్పీ చేతన్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# రానున్న పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి**

**కేసముద్రం,జనవరి 28, (తరంగాలు)**
విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించి రానున్న పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, అన్నారు. కేసముద్రం మండలంలోని పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న స్పెషల్ టెస్ట్ తీరును గమనించి పలు సూచనలు అందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ అందించామని మరింత మెరుగైన విద్యను అభ్యసించడానికి గాను ఇంగ్లీష్ ఐపాస్ ను కూడా అందిస్తామని తెలిపారు.అందరు విద్యార్థులు స్పెషల్ టెస్టులకు హాజరయ్యేలా ఆయా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చూడాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు.పాఠశాల పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ స్పెషల్ టెస్టు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, తమలో ధైర్యాన్ని నింపుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు.పాఠశాలలో 10వ తరగతిలో 42 మంది విద్యార్థులకు గాను 41 మంది విద్యార్థులు స్పెషల్ టెస్ట్ కి హాజరయ్యారు. ఒక విద్యార్థి అనారోగ్య కారణంతో పరీక్షకు హాజరు కాలేక పోయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి, తెలిపారు.తదనంతరం



శిథిలావస్థలో ఉన్న తరగతులను పరిశీలించి తరగతుల నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎడ్యుకేషనల్ వర్క్ఇంజనీర్, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# తరంగాలు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన

**-నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ**



**నల్లబెల్లి /జనవరి 28, తరంగాలు :**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తరంగాలు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను తహసిల్దార్ ముప్పు కృష్ణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలు నిజాయితీతో నిర్భయంగా వార్తలు రాయడంలో తరంగాలు పత్రిక దిట్ట అని అన్నారు.ఈ కార్యక్రమంలో తరంగాలు దినపత్రిక పాత్రికేయులు వల్లే రమేష్, కొమ్ము రాజు,ప్రజా సంఘాలు నాయకులు,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హలో బిసి-చలో వరంగల్

**-బీసీల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలి**
**-మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడపైన అర్జున్**




**మిర్యాలగూడ ఆర్సీ, 28జనవరి, తరంగాలు:**
హలో బిసి -చలో వరంగల్ బీసీల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడపైన అర్జున్ పిలుపునిచ్చారు .ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో జరిగే బీసీల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని మిర్యాలగూడలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రాలు, వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడపైన అర్జున్ , కోల సైదులు , తిరుమలగిరి అశోక్, దాసరాజు జయరాజు,హాజరై మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ లు. కల్పించాలని అలాగే ఈ. డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని అలాగే ప్రతి కోటాలో బీసీలకు సగభాగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో జరిగే మహాసభకు బీసీలందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల సత్యం ,గంగాధర్, అంజి గౌడ్, రాంబాబు, సిద్ధం రాజు, సుదర్శన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం

**-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా అకౌంట్లో డబ్బులు**
**-బొమ్మకంటి రుద్రమదేవి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**



**పరకాల 28 జనవరి తరంగాలు**
తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సోదరులకు కౌలు రైతు సోదరులకు రైతు కూలీలకు మన ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు రారాజు చేసే ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగారు తుమ్మల నాగేశ్వర రావు జనవరి 26 తారీఖున రైతు సోదరులు ఖాతాలో రైతు భరోసా ఎకరానికి 6000 రూపాయలు ఇస్తున్న మన భారతదేశంలో దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద ప్రజలకు అందించి బడుగు బడును అయిన వర్గాల కోసం అహర్నిశలు నిరంతరం కృషి అభివృద్ధి ధ్యేయంగా పని చేసే విధంగా మన ఏకైక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని,మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్న మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి, పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న పరకాల నియోజకవర్గం శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి కి తెలంగాణ మన రైతు సోదరుల తరపున మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# అదనపు ప్రోగ్రాం అదికారిగా పని చేస్తున్న ఇందిర



**పరకాల 28 జనవరి తరంగాలు**
76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాలో ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగులలో పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అదనపు ప్రోగ్రాం అదికారిగా పని చేస్తున్న ఇందిరకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఐఏఎస్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న సందర్భంగా మండల ప్రజా పరిషత్ పరకాల కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజియస్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ఈజియస్ ద్వారా గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి కల్పించి వారిని ఉన్నత స్థాయికి ఎదగడానికి ఏపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేసి జిల్లాలో మండలాన్ని మొదటి స్థానంలో ఉంచడానికి రాత్రింబగల్లు కష్టపడి పని చేస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గత 15 రోజుల నుండి కష్టపడి పని చేసిన కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీకాంత్, మొగిళి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి లను కూడా శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు శైలశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు వెంకట లక్ష్మణ్, సుమలత, రిజ్వానా ,శ్రీనివాస్, దినేష్ అంజలి ప్రవీణ్ కుమార్, రమేష్, కిరణ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లు బాబు కోమల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి కి ఘన సన్మానం



**ఆలేరు ఆర్సీ, జనవరి 28(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జిల్లా మరియు వివిధ మండలాల పాఠశాలల కరస్పాండెంట్లు కలిసి ఇటీవల బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డికి పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి జిల్లా బడ్జెట్ స్కూల్ యాజమాన్యనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియాల దుర్గ ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, శ్రీరామ్, చెంద్రశేఖర్, బాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, పడాల వెంకటేశం, మజీద్ బాబా, జానీ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**
డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం మధ్యాహ్నం 12 గంటల నుండి 13 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 21 సలహాలు సూచనలు రావడం జరిగింది అందులో ముఖ్యంగా మహబూబాబాద్ నుండి గార్ల ఖమ్మం, గార్ల నుండి వివిధ రూట్లో బస్సు సౌకర్యం కోరడం జరిగింది. మహబూబాబాద్ నుండి కల్వల- కేసముద్రం మీదుగా వరంగల్ కు మరియు పరిసర గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం కోరడం జరిగింది. మహబూబాబాద్ నుండి కొర్వోలు మీదుగా అదనపు ట్రిప్పులు కోరడం జరిగింది. మరిపెడ బంగ్లా నుండి బాఓ జిగూడానికి మరియు హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కోరడం జరిగింది. బలపాల నుండి డోర్నకల్- లింగాల- ఇల్లందు వరకు బస్సు సౌకర్యం కోరడం జరిగింది. గూడూరు నుండి గాజుల గట్టు- గుండెంగా మీదుగా నెక్కొండ వరకు మరియు మహబూబాబాద్ నుండి కేసముద్రం -ఇనుగుర్తి మీదుగా అన్నారం వరకు బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరగా, డిపో మేనేజర్ శ్రీ ఎం శివప్రసాద్ సాధ్యసాద్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని తెలియజేసినారు .

# ఎంపీ వద్దిరాజు నిమ్స్ ఆస్పత్రికి ఎలక్ట్రిక్ బగ్గీ బహూకరణ










**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తరంగాలు):**
ఖమ్మం జిల్లా చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రముఖమైన పెద్ద ఆస్పత్రి అయిన నిమ్స్ కు ప్రతినిత్యం రోగులు వారి సహాయకులు సందర్శకులు వేల సంఖ్యలో వస్తూ పోతూ ఉంటారు. వీరి సౌకర్యార్థం సౌలభ్యం కోసం రవిచంద్ర తన ఎంపీ నిధుల నుంచి ఎలక్ట్రిక్ బగ్గీ అందజేశారు. దీనిని ఎంపీ వద్దిరాజు నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్ తో కలిసి మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఎంపీ వద్దిరాజు ఈ ఆస్పత్రికి గతంలో కూడా రెండు బగ్గీలను సమకూర్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను డాక్టర్ లక్ష్మీభాస్కర్, పీఆర్వోలు సత్యాగౌడ్, వరలక్ష్మీ,ఉషా తదితరులు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బగ్గీని ప్రారంభించిన సందర్భంగా ఎంపీ వద్దిరాజు, డాక్టర్ లక్ష్మీ భాస్కర్ లను యూత్ లీడర్ సూర్య విష్ణు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు అనుచరులు బండి సంజీవ్, యాదా క్రాంతి, బండారి అనిల్, అభిమానులు వెంకట్ గౌడ్, పీ.శ్రీరామ్, జీ.అరుణ్, ఆస్పత్రి లేబర్ కాంట్రాక్ట్ సూపర్ వైజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్





**-ప్రభుత్వం పాఠశాల చదవడం పేదవిద్యార్థులకు వరం లాంటిది**
**-మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య**

**కేసముద్రం, జనవరి 28, (తరంగాలు)**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లోని విద్యార్థిని విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో కెరీర్ గార్డెన్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం పేద విద్యార్థులకు వరం లాంటిదని ఇలాంటి ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని ఉన్నత స్థాయికి ఎదగాలని పదవ తరగతి తర్వాత విద్యార్థులకు చదువుకోవడం కోసం అనేక మార్గాలు ఉన్నాయని, విద్యార్థులు ఎవరైతేఅసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారో వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, విద్యార్థులు వారి జీవితాలను బంగారం ఏం చేసుకోవాలని పేర్కొన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, ప్రోహిభిషనరీ అధికారి కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు, గంగుల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ప్రత్యేక అధికారుల పాలన.





**మహబుబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**
మున్సిపల్ పాలక వర్గం సమయం పూర్తి అయిపోయినందున ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చినందున మహబూబాబాద్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో నియమించడం జరిగింది.మంగళవారం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ /మున్సిపల్ ప్రత్యేక అధికారి లెనిన్ వత్సల్ టొప్పోను మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, టీజీవో నాయకులు తదితరులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి సామాన్యుడు దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, జనవరి 28(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నేటి సామాన్యుడు దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ నేటి సామాన్యుడు దిన పత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . నేటి సామాన్యుడు దిన పత్రిక సామాన్యుడి గొంతుక కావాలని అన్నారు . నిజాలను నిర్భయంగా రాయాలని కోరారు . ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షఫీయోద్దీన్ , టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , నేటి సామాన్యుడు దిన పత్రిక ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రతినిధులు నజీర్ ఖాన్ , గుర్రం మల్లేష్ , దంతూరి సుమలత గౌడ్ , గుంటి శివ కుమార్ , నోముల మల్లేష్ గౌడ్,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు .

# జబర్ధస్త్' రాజమౌళి కి డాక్టరేట్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**

జబర్ధస్త్' రాజమౌళి కి రవీంద్రభారతిలో న్యూ లైఫ్? థియోలాజికల్? యూనివర్శిటీ, హైదరాబాద్? వారు డాక్టరేట్? అందజేసింది. ఛైర్మన్? డాక్టర్? జోసఫ్? పలంగి, ఎగ్జిక్యూటివ్? డైరెక్టర్? శామ్యూల్? చేతుల మీదుగా డాక్టరేట్? పత్రాలను అందుకున్నారు. పూర్తి పేరు గడ్డం రాజమౌళి, తండ్రి : తిరుపతి , తల్లి పేరు: రాజమ్మ, భార్య : సావిత్రి, పిల్లలు: భానుశ్రీ, రాఘవేంద్ర, విద్యార్హతలు: బి.ఏ. బిఈడి, సెల్: 99086 53374, జన్మస్థలం: గ్రామం జంగిలిగొండ, మండలం మహబూబాబాద్, జిల్లా మహబూబాబాద్. విద్యాభ్యాసం:5వ తరగతి వరకు జంగిలిగొండ, 6వ తరగతి వీఎస్ లక్ష్మీపురం, 7వ తరగతి, నుంచి ఇంటర్మీడియేట్, డిగ్రీ మహబూబాబాద్, బీఈడీ బోనగిరి.కళారంగం: చిన్నతనంలోనే గ్రామంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమంలో స్వరం మార్చి మాట్లడి నవ్వులు పూయించాడు. విద్యాదశలోనే ఆటాపాటలతో చిన్న చిన్న ప్రదర్శలు ఇచ్చారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్‌లో వివిధ కళాప్రదర్శనలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. నటన రంగం : చిన్న చిన్న కార్యక్రమాలలో ప్రారంభించిన తన నటనా ప్రస్థానం బుల్లితెర వెండితరకు చేరింది. ఈటీవీలో ప్రసారమవుతున్న 'జబర్ధస్త్'లో 2014లో ప్రవేశించి 450స్కిట్లు చేశారు. జబర్ధస్త్ రాజమౌళిగా పేరొచ్చింది. మాటీవీ ప్రసారమవుతున్న 'కామీడిస్టార్'లోని 2023



సంవత్సరంలో 25ఎఫ్‌సోడ్‌లో, ఎన్‌టీవీలో ప్రసారమవుతున్న '90ఎంఎల్ నాగులు'లో 2019లో 150ఎఫ్‌సోడ్‌లో హాస్యనటుడుగా పని చేశారు. ప్రదర్శనలు : 15 విదేశాల్లో, ఇతర రాష్ట్రల్లో అనేక ప్రదర్శనలిచ్చాడు.సుమారు 5వేలకుపైగా స్టేజీకార్యక్రమాలు, అనేక ప్రదర్శనలు ఇచ్చారు.సినిమారంగం: బుల్లితెరపై నటిస్తూ వెండితెరపై నటించే ఆవకాశం దక్కించుకున్నాడు. 2016 నుంచి ఇప్పటి వరకు 40 సినిమాలలో నటించారు. మరో 10సినిమాలు విడుదలకు సిద్దంగా ఉన్నాయి. ఉద్యోగం: తెలంగాణ ఉద్యమంలో జరిగిన దూంధాంలో అనేక ప్రాంతంలో ప్రదర్శలు ఇచ్చి, ఆటాపాటలతో అందరిని అలరించారు. 2014లో తెలంగాణ సాంస్కృతికసారథి ఉద్యోగం పొంది, మహబూబాబాద్ జిల్లాలో పని చేస్తున్నారు.సామాజిక సేవ : నిరుపేద వృద్దులకు దుప్పట్ల పంపిణి, ఆనాథ పిల్లలకు దుస్తువులు, ఆర్థిక సహాయం అందజేశారు. బాలవికాస్ సేవ సంస్థలో 2010 నుంచి 2014 వరకు కోఆర్డినేటర్‌గా పని చేసి, విద్యావికాసం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పురస్కారాలు : 2012లోని రవీంద్రభారతిలో డిప్యూటీ మాజీ సీఎం దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు అందుకున్నారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం 'జిల్లా కళాకారుడి'గా ఉత్తమ అవార్డు, 2017లోని శిల్పకళవేధికలో కమలహాసన్ చేతుల మీదుగా హాస్యనటుడిగా అవార్డు అందుకున్నారు. 2021లో మహాత్మగాంధీ నేషనల్ అవార్డు, 2022లో 'నటచక్రవర్తి' ఆవార్డు, కళారత్న అవార్డు అందుకున్నారు. 2018లో ఉత్తమ టీవీ కమెడియన్‌గా మథర్‌తెరిస్సా అవార్డు, చెందు ఎల్లమ్మ అవార్డుతో పాటు విదేశాల్లో, ఢిల్లీలో, గుజరాత్‌లో ఎన్నో అవార్డులు అందుకున్నారు.

## నిరుపేద కుటుంబానికి 5000ల ఆర్థిక సహాయం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 28(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఫౌండేషన్ ద్వారా కొల్లూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కస్తూరి ఎల్లయ్య కస్తూరి ఎల్లమ్మ తన కూతురు ఆహ్వాన వివాహ పత్రిక బీర్ల ఐలయ్యకు అందజేశారు. వారిని శాలువతో సన్మానం చేసి తన కుమార్తె వివాహానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శాలువాతో సన్మానం చేసినారు కస్తూరి ఎల్లయ్య కుటుంబం.ఈ కార్యక్రమంలో కస్తూరి ఎల్లయ్య భార్య కస్తూరి ఎల్లమ్మ కస్తూరి రజినీకాంత్ కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి సిద్దార్థ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ జిల్లా కార్యదర్శి గాజుల దశరథ మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దేపాక గణేష్ గాజుల వెంకటేష్ అచ్చిని బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పిడియస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ను జయప్రదం చేయండి.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**

ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో జరిగే పిడియస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ను జయప్రదం చేయాలని పిడి యస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ పిలుపునిచ్చారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనీ కోర్టు ఎదురుగా అంబేద్కర్ విగ్రహం దగ్గర పిడిఎస్ యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు గుర్తించలని అన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గుర్తించాలని ఆయన అన్నారు.సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ 7500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఒక సంవత్సరం గడిచిన నేటికీ చెల్లించకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పెను బారంగా మారిందని వారు తెలిపారు.రాష్ట్రంలో ఉన్న



విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సర్లను నియమించలేని దుస్థితి నెలకొని ఉందని అన్నారు.ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు.రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి పోరాడాలని అన్నారు.ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి యస్ యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవిడితో ముందుకు సాగనున్నామని అన్నారు.ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు... కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలలో సంస్కరణల పేరుతో తీసుకొస్తున్న ముసాయిదా ఫెడరల్ స్ఫూర్తి కి అత్యంత ప్రమాదకరమని అన్నారు. యూనివర్సిటీల వీసీల నియామకం కూడా కేంద్ర ప్రభుత్వమే చేపడుతూ ఉండటం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని అందుకు ఐక్య పోరాటాలు అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి గౌతం, జిల్లా ఉపాధ్యక్షులు నందిశ్వర్, జిల్లా నాయకులు సుహిత,తరుణ్, శ్యామ్ , ప్రవీణ్ కుమార్, రవీందర్, సాయి విష్ణు, వివేక్,శివ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను విమర్శిస్తే ప్రతిఘటన తప్పదు

-మాలోత్ గాంధీ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తరంగాలు):**
బిజెపి నాయకులపై విమర్శలు చేసే నైతిక హక్కు కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలకు లేవని లక్ష్మీదేవిపల్లి మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. కొందరు రాజకీయం కోసమే అంబేద్కర్ పేరును వాడుకోవడం బాధాకరం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రతిఘటన తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు నాయక్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్నారు. రాజ్యాంగాన్ని అబాసపాలు చేసింది ఇందిరాగాంధీనే అన్నారు. రాజకీయం కోసమే గద్దర్నీ తెరమీదకు తీసుకురావడం జరిగిందన్నారు. రాజకీయంగా ఎదగద్దనే ఉద్దేశంతోనే అనేకమందిని ఓడగొట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ అంటేనే దేశం కోసం ధర్మం కోసం పనిచేసే వ్యవస్థ అని స్పష్టం చేశారు. దళితులపై దాడులు చేసినప్పుడు బిజెపి పార్టీ ఉందా అని ప్రశ్నించారు. దళితులను గుడిలోకి రానీయకుండా అడ్డుకున్నది ఎవరు అందరికి తెలుసు అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రపతి పదవులు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవకాశవాద రాజకీయాలు చేసేదే కాంగ్రెస్ మాత్రమేనని స్పష్టం చేశారు. బిజెపి పార్టీపై కానీ బిజెపి నాయకులపై విమర్శలు చేస్తే సహించబోమన్నారు. బిజెపి అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని మాలోత్ గాంధీ నాయక్ పేర్కొన్నారు.

## డిసిసి ఉపాధ్యక్షుడిగా పైళ్ల సోమిరెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 28(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పైళ్ల సోమిరెడ్డిని నియమిస్తున్నట్టుగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి నియామక పత్రం అందజేశారు.ఈసందర్భంగా పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్కి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞత తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ దర్నాలో పాల్గొన్నా ఆత్మకూరు(ఎం) మండల బిఆర్ఎస్ మహీళ నాయకులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 28(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మహీళ నాయకులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన దర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్ మహీళ విభాగం అధ్యక్షురాలు సొలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి,బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, యాదలక్ష్మి, సంద్యా, తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ రవిని పరామర్శించిన టీజేయు జిల్లా అద్యక్షులు షానూర్ బాబా



**లఆలేరు ఆర్సీ,జనవరి 28(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు క్యాన్యూస్ రిపోర్టర్ ముల్లక్కల రవికి ఇటీవల కంటి సర్జరీ జరిగింది.విషయం తెలిసిన వెంటనే మంగళవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా వారి ఇంటికి వెళ్లి పరమార్శించి,ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని రవికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని మోదీకి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పటాలకు పాలాభిషేకం




**ఆలేరు ఆర్సీ, జనవరి 28(తరంగాలు):**
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం రోజు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి పాలాభిషేకం చేయడం జరిగింది. దేశ అత్యున్నత గౌరవపదమైన పద్మశ్రీ అవార్డును దళిత జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగకి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్ బిజెపి జిల్లా అధ్యక్షులు వాసం భాస్కర్ బిజెపి ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింగ్ రావు ప్రస్తుత మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కోటేష్ మరియు రాష్ట్ర జిల్లా పట్టణ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ మొక్కలు మా అమ్మలకే అంకితం

-హరిత మిత్ర అవార్డు గ్రహీత.....దైద వెంకన్న...

-ప్రిన్సిపల్ అశోక్ కుమార్.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పాత కలెక్టర్ ఆఫీస్ లో ఉన్న గురుకులం కాలేజీలో పేర్వల్ పార్టీ సందర్భముగా వారి అమ్మల పేరుతో 300 పువ్వులా మొక్కలు షో మొక్కలు నాటారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ హరిత దీక్షలో భాగంగా అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పంతో 300 మొక్కలు నాటమని తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మొక్కల సంరక్షకులు దైద వెంకన్న లు మాట్లాడుతూ మేము ఈ రోజు మా అమ్మల పేరుతో మొక్కలు నాటి ఈ మొక్కలను మా అమ్మ లకే అంకితం ఇస్తున్నాము. ఈ మొక్కలను మేము కంటికి రెప్పలగా కపడుకుంటామని అన్నారు.ఇంత అందంగా జీవిస్తున్నము అంటే కారణం అమ్మ. నరేంద్ర మోడి గొప్ప మనసుతో ఆలోచించి అమ్మ పేరుతో మొక్కలు నాటి అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. అమ్మను ఎవ్వరైనా చిన్న చూపు చూడరు కాబట్టి అమ్మ పేరుతో మొక్క నాటితే అమొక్కను తప్పకుండా కపడుకుంటారు కాబట్టి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారాని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు. విద్యార్డులు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డు పై బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక నెహ్రూ సెంటర్లో నెహ్రూ విగ్రహం వద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలోని, నియోజకవర్గాల అధ్యక్షులు మరియు వివిధ మండలాల అధ్యక్షులతో కలిసి నిన్న గద్దర్ అవార్డు పై కేంద్రమంత్రి బండి సంజయ్ మీడియా ముందు గద్దర్ పై తీవ్ర విమర్శలు చేయడంతో దిష్టిబొమ్మ దహనం చేశారు.వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్ కుటుంబానికి క్షమాపణ తెలిపాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిలుగుల భాస్కర్, శ్రావణ్,డోర్నకల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చాగంటి సందీప్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ శ్యాం కుమార్, మహబూబాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాంపల్లి నవీన్, కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్,కార్తీక్ గౌడ్, మహబూబాబాద్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ గౌడ్,దుర్గేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్షల డప్పులు సన్నాహక ప్రదర్శన



**ఆలేరు ఆర్సీ, జనవరి 28(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహక ప్రదర్శన.కళా నేతల కళా ప్రదర్శన.రాజాపేట పట్టణం మాదిగ పల్లెలో ఇంటి ఇంటికి గల్లీ గల్లీ డప్పు ప్రదర్శన.ఎంఆర్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ యస్సీ వర్గీకరణ రాష్ట్రంలో అమలు చేయాలనీ డిమాండ్తోఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల ఆత్మగౌరవ సాంస్కృతిక ప్రదర్శన జయప్రదం చేయడం కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగలను సబ్బండ కులాలను ఏకం చేస్తూ కళా నేతల బృందం 25 రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలు పర్యటిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండల కేంద్రంకు చేరుకుంది. ఈ సందర్భంగా రాజాపేటలో డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. 31 వ తేదీన జిల్లా కేంద్రంలో లక్ష డప్పుల వేల గొంతుల సన్నాహక సదస్సు జయప్రదం చేయాలనీ పిలుపు నివ్వడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత దాని అమలు కోసం మరో పోరాటం చేయాల్సిన అవసరం లేదని కానీ కొందరు మాలలు స్వార్ధపరులు కల్పిస్తున్న అడ్డంకుల వల్ల మాదిగ బిడ్డలు రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి లేకుండా ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగలకు అన్యాయం చేశాడని అన్నారు. రేవంత్ రెడ్డి మీద మాలల ఒత్తిడి ఉన్నప్పటికీ మాదిగలకు ఇచ్చిన మాట



ప్రకారం వర్గీకరణ అమలులో తీసుకురావడానికి చిత్తశుద్ధితో ముందుకు నడుస్తాడని ఆశిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ న్యాయం కాబట్టే యావత్ సమాజం ఉద్యమానికి అండగా నిలబడుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం అలాగే జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడం కోసం ఫిబ్రవరి 7న ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్న నేత్రుత్వంలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని వచ్చే ప్రతి ఒక్కరు వెంట డప్పు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సాంస్కృతిక పరికరాలు ఉన్నప్పటికీ అత్యంత ఆధునిక సాంస్కృతిక చిహ్నం మాత్రం కేవలం డప్పు మాత్రమే అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంస్కృతిక పరికరాల ప్రదర్శనల పోటీలు పెడితే ప్రపంచంలో మొదటి స్థానంలో డప్పు మాత్రమే వస్తదన్నారు. డప్పుకు గౌరవం పెంచడం కోసం , జాతికి గెలుపును అందించడం కోసం వేల గొంతులు లక్షల ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో భారీ ఎత్తున డప్పు కళాకారులు, కళానేతలు రాజకీయ వ్యక్తులు, ఉద్యమకారులు , పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,కళా నేతల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాటేపాక శంకర్ మాదిగ,కళానేతల సంఘం నేతలు పాలడుగు అంజి మాదిగ, జెర్రిపోతుల కరుణాకర్ మాదిగ,సీనియర్ నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, రాంగోళ్ళ శ్రీనివాస్ మాదిగ,పెద్దోళ్ల ప్రభాకర్ మాదిగ,కోయ ఉపేందర్ మాదిగ,కోయ మధు మాదిగ,కోయ కుమార్ మాదిగ,కోయ బాలరాజు మాదిగ, సిర్పంగా కుమార్ మాదిగ,కోయ కనకయ్య మాదిగ, రాంగోళ్ళ బాబు మాదిగ,ఎర్ర బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు. కళా నేతల సంఘం నాయకులు, ఎమ్మార్పియస్, యం యస్ పీ నేతలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన శంతన్ రామరాజు దంపతుల జన్మదిన వేడుకలు

-ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డా. బి. మురలీ నాయక్ దంపతులు...

-రెడ్ కార్పెట్ పరిచి, టపాసులు కాల్చి ఆహ్వానం పలికిన....శంతన్ రామరాజు..

-నాకోసం కష్టపడ్డవారిని కంటికి రెప్పలా కపడుకుంటానన్న.......ఎమ్మెల్యే. డాక్టర్ మురళి నాయక్.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 28 (తరంగాలు)**
తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర బీసీనేత శంతన్ రామరాజు జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరాం నగర్ బీసీ కాలనీలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానుకోట ఎమ్మెల్యే ఉమా మురళీ నాయక్ దంపతులకు అపూర్వస్వాగతం లభించింది. శాలువాకప్పి, బొకే ఇచ్చిన అనంతరం టపాసులు పేలుస్తూ 'రెడ్ కార్పెట్" పరిచి, గజమాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. తన అనుచరుడు శంతన్ రామరాజు దంపతుల ఇరువురి పుట్టినరోజు ఒక్కరోజే కావడం పట్ల ఎమ్మెల్యే ఆశ్చర్యానందాన్ని వ్యక్తంచేశారు. కేక్ కట్ తినిపించి ఇద్దరినీ ఆశీర్వదించారు. బోజనానతరం ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ అత్యదిక మెజారిటీతో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన మానుకోట నియోజకవర్గ ప్రజలకు జన్మజన్మలకూ రుణపడి వుంటానన్నారు. నాగెలుపులో ముఖ్యభూమిక పోషించిన శంతన్ రామరాజు లాంటి నిఖార్సైన పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గత రెండున్నర దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసాడని కొనియాడారు. ఆర్థికంగా, శారీరకంగా నష్టపోయి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా తాను నిర్దేశించుకున్న లక్ష్యం కోసం అహర్నిశలూ పనిచేస్తున్న శంతన్ రామరాజుకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. అదేవిధంగా ప్రజల ఆశీర్వాదంతో వచ్చే నాలుగేళ్లలో మానుకోటను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మారుస్తానని అన్నారు. శంతన్ రామరాజు మాట్లాడుతూ నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం ఎమ్మెల్యే మురళీ నాయక్ అని అన్నారు. ప్రజల ఆశీస్సులతో త్వరలోనే ఖాయంగా మంత్రిపదవి వరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మురళీ నాయక్ హయాంలో నాలాంటి ఉద్యమకారులకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో శనిగపురం మాజీ సర్పంచ్ రామరాజు భిక్షపతి, తెలంగాణ ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, నారాయణ్ సింగ్, గోనె శ్యామ్ రావు, ఆంధ్రప్రభ స్టాఫర్ మహ్మద్ సుభాని, సీనియర్ జర్నలిస్ట్ గొర్రె చిట్టిబాబు, రామరాజు సాగర్, ఆవేత్ కుమార్, చిట్టిమల్ల శ్రీమన్, చుక్క శ్రీనివాస్, బండి శ్రీహరి, వేల్పుల లక్ష్మణ్, విష్ణు, బోయిని విజయ్, లకావత్ కిషన్, సురేష్, రాం రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై విద్యార్థుల అవగాహన కార్యక్రమాలు

**కల్వకుర్తి, జనవరి 28 (తరంగాలు)**
కల్వకుర్తి పట్టణంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఈ రోజు విద్యార్థులు ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాలు ఎలా నివారించాలో అవగాహన కల్పించారు. మహబూబ్నగర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, విద్యార్థులు వాహనదారులకు హెల్మెట్ ధరించే ప్రాముఖ్యతను, హెల్మెట్ లేకపోవడం వలన జరిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థులు వాహనదారులకు, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం, పోలీస్ సూచనలు పాటించడం, మరియు ఓవర్ స్పీడ్ గా వెహికల్ నడపకూడదని వివరిస్తూ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని జరగాలని, ప్రజలు అందుకు సహకరించాలని విద్యార్థులు కోరారు.



# బిజినెస్

## ఎలక్ట్రిక్ కార్ల వాటా పెంపే లక్ష్యం..

### 20శాతం సేల్స్‌పై హ్యుందాయ్ మోటార్స్ ఫోకస్




పెట్రోల్, డీజిల్ ధరలకు తోడు కర్బన ఉద్గారాల నియంత్రణ కోసం ఆల్టర్నేటివ్ మొబిలిటీ ఆప్షన్ల వైపు మళ్లుతున్నారు. ప్రత్యేకించి ఎలక్ట్రిక్ కార్లపై మోజు పెంచుకుంటున్నారు. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌లో దీర్ఘకాలంలో 20 శాతం వాటా సంపాదించాలన్న లక్ష్యంతో ముంఎస్‌యూవీ కార్లలో అత్యంత పాపులర్ కారుగా నిలిచిన క్రెటాకార్లు ఇప్పటి వరకూ 11 లక్షలకు చేరుకున్నాయి. క్రెటా కార్ల విక్రయాల్లో ఎలక్ట్రిక్ క్రెటా వాటా పది శాతం ఉంటుందని అంచనా వేస్తోంది. 11 లక్షల మందికి పైగా కస్టమర్ల విశ్వాసాన్ని చూరగొన్నామని, ఈవీ కార్ల సెగ్మెంట్‌లోకి ఎంటరైన క్రెటా కారును మరే మోడల్ కారు చేరుకోలేదని హ్యుండాయ్ మోటార్ ఇండియా ఎండీ యున్‌సూ కిమ్ చెప్పారు. సమీప భవిష్యత్‌లో మరో మూడు ఎలక్ట్రిక్ కార్లను భారత్ మార్కెట్‌లో ఆవిష్కరిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఐసీఈ సెగ్మెంట్ కార్ల విక్రయాల్లో 14-15 శాతం వాటా కలిగి ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం దేశీయ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌లో టాటా మోటార్స్‌దే ప్రధానవాటా. టాటా టియాగో.ఈవీ, టాటా పంచ్.ఈవీ, టాటా నెక్సాన్.ఈవీ, టాటా కర్వ్.ఈవీ కార్లు అత్యధికంగా అమ్ముడవుతున్నాయి. ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో బెస్ట్ సెల్లింగ్ మోడల్‌గా ఉన్న క్రెటా ఈవీ వర్షన్ కారు సేల్స్ పది శాతం ఉంటాయని అంచనా వేస్తున్నట్లు హ్యుండాయ్ మోటార్ ఇండియా సీఓఓ తరుణ్ గార్గ్ తెలిపారు. 2025లో విక్రయాలు పెరుగుతాయని భావిస్తున్నామన్నారు. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ఎలక్ట్రిక్ క్రెటా ఆవిష్కరించినప్పటి నుంచి కస్టమర్ల నుంచి చాలా మంచి స్పందన వస్తోందన్నారు. ప్రస్తుత కార్ల మార్కెట్‌లో ఎలక్ట్రిక్ కార్ల వాటా 2.5 శాతం మాత్రమే. 2025, 2026ల్లో పరిస్థితి మెరుగవుతుందని అంచనా వేస్తున్నామని తరుణ్ గార్గ్ చెప్పారు.

## మధ్యతరగతికి ఊరట కలిగించేలా బడ్జెట్.. ఆర్థిక నిపుణుల అంచనాలు ఇవే..!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్ లో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. దేశ ప్రగతి, ప్రజల సంక్షేమాన్ని లెక్కలోకి తీసుకుని బడ్జెట్ లో రాయితీలు, మినహాయింపులు ఇస్తారు. ప్రస్తుతం నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వాటికి అనుగుణంగా వేతనాలు లేవు. దీంతో జీతంలో ఎక్కువ భాగంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను చెల్లించే వేతన జీవులందరూ పన్ను మినహాయింపు కోసం ఎదురు చూస్తున్నారు. సాధారణంగా బడ్జెట్ ప్రక్రియలో ఖరారు చేసిన చివరి అంశాలలో ఆదాయపు పన్ను రేట్లు ఉంటాయి. చాలా మంది ఆర్థిక వేత్తలు, నిపుణులు ఆదాయపు పన్ను మినహాయింపు పెంపు పైనే ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా మధ్య తరగతిపై భారాన్ని తగ్గించడానికి పన్ను రేట్లను పునర్నిర్మించాలని వాదించారు. గతేడాది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జీతం పొందే వ్యక్తుల కోసం స్టాండర్డ్ డిడక్షన్ ను రూ.75 వేలకు పెంచారు. అలాగే




పన్ను శ్లాబ్ లను కూడా సవరించారు. ఈ మార్పుల వల్ల పన్ను చెల్లింపుదారులకు రూ.17,500 నికర లాభం వస్తుందని తెలిపారుకొత్త బడ్జెట్ లో స్టాండర్డ్ డిడక్షన్ ను మరింత పెంచడంపై ప్రభుత్వంలో చర్చలు జరిగాయి. దీన్నిపెంచితే పన్ను చెల్లింపుదారులందరికీ గణనీయమైన ఉపశమనం కలుగుతుంది. ప్రధానంగా మధ్యతరగతి ప్రజలకు ఆదాయాన్ని పొదుపు చేసుకునే వీలుంటుంది. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు జరుగుతున్నాయి. కొత్త పన్ను విధానంలో రూ.మూడు లక్షల వరకూ పన్ను ఉండదు. రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకూ ఐదు శాతం, రూ.7 లక్షల నుంచి రూ.పది లక్షల వరకూ పది శాతం, రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకూ 15 శాతం, రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ 20 శాతం, రూ.15 లక్షలకు పైబడి 30 శాతం చెల్లించాలి. ఒక పాత పన్ను విధానంలో రూ.2.50 లక్షల వరకూ పన్ను ఉండదు. రూ.2.50 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఐదు శాతం, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ 20 శాతం, రూ.10 లక్షలకు పైబడి 30 శాతం పన్ను విధిస్తారు. కొత్త పన్ను విధానంలో రేట్లను మెరుగుపర్చడంతో పాటు ఆరోగ్య బీమా, పెన్షన్ కాంట్రిబ్యూషన్ వంటి ఖర్చులకు రాయితీలు పెంచే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఎస్‌బీఐ నుంచి వచ్చిన నివేదిక ప్రకారం రూ.50 వేల వరకూ ఆరోగ్య బీమా మినహాయింపులు, రూ.75 వేల నుంచి రూ.1 లక్ష వరకూ నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) విరాళాలు ఉన్నాయని సూచించారు.

## ఏఐ చార్జింగ్ ప్రొటెక్షన్ ఫోన్ ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 9 హెచ్‌డీ ంచింగ్..

### -రూ.6,699లకే లభ్యం..!

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ ఇన్‌ఫినిక్స్ తన ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 9 హెచ్‌డీ ఫోన్‌ను మంగళవారం భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. 2023 డిసెంబర్‌లో ఆవిష్కరించిన ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 8 ఫోన్ కొనసాగింపుగా ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 9 హెచ్‌డీ ఫోన్ వస్తోంది. 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 6.7 అంగుళాల హెచ్‌డీం స్క్రీన్, డ్యుయల్ స్టీరియో స్పీకర్స్, డీటీఎస్ ఆడియో ప్రాసెసింగ్ ఉంటుంది.ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 9 హెచ్‌డీ ఫోన్ బ్యాటరీ హెల్త్, ఓవర్‌చార్జింగ్ నుంచి రక్షణ కల్పించేందుకు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) చార్జ్ ప్రొటెక్షన్ ఫీచర్‌తో వస్తుంది. 5000ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. బ్యాటరీ సింగిల్ చార్జింగ్ పూర్తయితే 14.5 గంటల వీడియో ప్లే బ్యాక్,



8.6 గంటల గేమింగ్ ఫీచర్లు ఉన్నాయి. వై-ఫై, బ్లూటూత్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్, 3.5 ఎంఎం హెడ్‌ఫోన్ జాక్ కనెక్టివిటీ ఉంటుంది. ఇన్‌ఫినిక్స్ స్మార్ట్ 9 హెచ్‌డీ ఫోన్ రూ.6,699లకు లభిస్తుంది. స్పెషల్ డే వన్ ఆఫర్ కింద రూ.6,199లకు సొంతం చేసుకుంది. ఫిబ్రవరి నాలుగో తేదీ నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో సేల్స్ ప్రారంభం అవుతాయి. మింట్ గ్రీన్, కోరల్ గోల్డ్, నియో టైటానియం, మెటాలిక్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 6.7 అంగుళాల హెచ్‌డీం స్క్రీన్, సౌండ్ బూస్ట్ టెక్నాలజీ, డీటీఎస్ ఆడియో ప్రాసెసింగ్‌తోపాటు డ్యుయల్ స్పీకర్లు ఉంటాయి.

# స్పోర్ట్స్

## మూడో టీ20 మ్యాచ్‌లో 26 పరుగులతో ఇంగ్లండ్ విజయం

ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో మంగళవారం రాత్రి జరిగిన మూడో టీ-20 మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు 26 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత టాస్ గెలుచుకున్న టీం ఇండియా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ విధించిన 172 పరుగుల లక్ష్యాన్ని చేధించడటంలో టీం ఇండియా బ్యాటర్లు విఫలమయ్యారు.టీం ఇండియా ప్లేయర్ హార్దిక్ పాండ్యా 35 బంతుల్లో 40 పరుగులు చేసి ఓవర్‌టన్ బౌలింగ్‌లో బట్లర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టాడు. ఓపెనర్లలో అభిషేక్ శర్మ 14 బంతుల్లో 24 పరుగులు, టీం కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ఏడు బంతుల్లో 14 పరుగులు చేశారు. తిలక్ వర్మ 18, అక్సర్ పటేల్ 15 పరుగులు చేశారు. తర్వాత ధృవ్ జురెల్, మహ్మద్ షమీ బ్యాట్ ఝుళిపించినా ఉపయోగం లేకపోయింది. నిర్దేశిత 20 ఓవర్లకు టీం ఇండియా తొమ్మిది వికెట్‌లు కోల్పోయి 145 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా అర్చర్,



బ్రైడన్ కార్స్ రెండేసి వికెట్లు, జామీ ఓవర్టన్ మూడు వికెట్లు తీశారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ ఓపెనర్లలో బెన్ డకెట్ 28 బంతుల్లో 51 పరుగులు, లియాం లివింగ్ స్టోన్ 24 బంతుల్లో 43 పరుగులు చేశారు. నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ జట్టు 171 పరుగులు చేసింది. టీం ఇండియా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి ఐదు, హార్దిక్ పాండ్యా రెండు, రవి బిష్ణోయ్, అక్సర్ పటేల్ చెరో వికెట్ తీశారు.

## వరల్డ్ రికార్డ్‌పై కన్నేసిన అర్ష్‌దీప్ సింగ్!

టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను వరల్డ్ రికార్డ్ ఊరిస్తోంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా ప్రధాన పేసర్‌గా సత్తా చాటుతున్న అర్ష్‌దీప్ సింగ్.. మంగళవారం జరిగే మూడో టీ20లో రెండు వికెట్లు తీస్తే అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున 100 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత బౌలర్‌గా నిలవనున్నాడు. అంతేకాకుండా అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన తొలి పేసర్‌గా చరిత్రకెక్కనున్నాడు. ఈ క్రమంలో అతను పాకిస్థాన్ పేసర్ హ్యారీస్ రౌఫ్ రికార్డ్‌ను అధిగమించనున్నాడు. రాజ్‌కోట్ వేదికగా జరిగే మూడో టీ20.. అర్ష్‌దీప్ సింగ్‌కు కెరీర్‌లో 62వ మ్యాచ్. ఇప్పటి వరకు అతను 62 టీ20ల్లో 98 వికెట్లు పడగొట్టాడు. గత రెండేళ్లుగా అర్ష్‌దీప్ సింగ్ నిలకడగా



రాణిస్తున్నాడు. హ్యారీస్ రౌఫ్ 72 మ్యాచ్‌ల్లో 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024లో కెనడాతో జరిగిన మ్యాచ్‌లో హ్యారీస్ రౌఫ్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టాప్‌లో కొనసాగుతున్నాడు. అతను 53 మ్యాచ్‌ల్లోనే 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. 2021లోనే పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోనే అతను ఈ ఫీట్ సాధించాడు. సందీప్ లామిచ్చనే 54 మ్యాచ్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు. గతేడాది బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో ఈ ఘనతను అందుకున్నాడు. వానిందు హసరంగా 63 మ్యాచ్‌ల్లో 100 వికెట్లు పడగొట్టగా.. హ్యారీస్ రౌఫ్(72 మ్యాచ్‌ల్లో), ఎహ్‌సన్ ఖాన్(71 మ్యాచ్‌ల్లో) ఈ ఫీట్ సాధించారు. అర్ష్‌దీప్ సింగ్.. ఐసీసీ టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024గా ఎంపికయ్యాడు. టీ20 ప్రపంచకప్ 2024లో పవర్ ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కూడా అర్ష్‌దీప్ సింగ్ నిలిచాడు.

## అండర్-19 టీ20ల్లో గొంగడి త్రిష తొలి సెంచరీ



ఐసీసీ అండర్-19 టీ20 మహిళా ప్రపంచకప్‌లో భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష వరల్డ్ రికార్డ్ సొంత చేసుకుంది. స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 53 బంతుల్లోనే సెంచరీ చేసి దుమ్మురేపింది. తక్కువ బంతుల్లో సెంచరీ త్రిష... ఐసీసీ U 19 టీ20 మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డ్ సాధించారు. కౌలాలంపూర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో అండర్-19 భారత్ మహిళా టీం దూసుకెళ్తోంది. వరల్డ్ కప్‌లో భాగంగా ఇవాళ స్కాట్లాండ్‌తో టీమిండియా తలపడింది. ఈ మ్యాచ్‌లో తెలుగు బ్యాటర్ గొంగడి త్రిష తక్కువ బంతుల్లోనే సెంచరీ చేసి సరికొత్త రికార్డు నమోదు చేసింది. మొత్తంగా ఆమె 59 బంతుల్లో 110 పరుగులు చేసి నాటౌట్‌గా నిలబడింది. ఇందులో 13 ఫోర్లు 4 సిక్స్‌లు కొట్టింది. అండర్-19 టీ20ల్లో తొలి సెంచరీ నమోదు చేసిన బ్యాటర్‌గా ఒక రికార్డు నమోదు చేసింది. అందులో తక్కువ బంతుల్లోనే ఆ రికార్డు సృష్టించింది త్రిష. స్కాట్లాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముందు భారత్ టాస్ ఓడిపోయింది. దీంతో భారత్ బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. ముందు బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 208 పరుగులు చేసింది. ఇందులో గొంగడి త్రిష 110 పరుగులు చేసింది. ఓపెనర్ కమలిని 51 పరుగులు చేసింది. సానికా చల్కే 29 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన త్రిష, కమలి కలిసి ఏర్పరిచిన పార్టనర్‌షిప్ కూడా రికార్డే. వీళ్లిద్దరు కలిసీ తొలి వికెట్‌కు 147 పరుగులు చేశారు.



# స్టార్ హీరోతో పూజాహెగ్డె లిప్‌లాక్

స్టార్ హీరోయిన్ పూజా హెగ్డేకు ప్రస్తుతం బ్యాడ్ లక్ నడుస్తుంది. ఈ అమ్మడు చేసిన సినిమాలని వరుసగా డిజాస్టర్ గా నిలిచాయి. సినిమాలు ఫ్లాప్ అయ్యాయి కానీ పూజా క్రేజ్ మాత్రం అక్కడా తగ్గలేదు. తెలుగులో తక్కువ సమయంలోనే తోపు హీరోయిన్ గా మారింది ఈ పొడుగుకాళ్ల సుందరి. నాగ చైతన్య ఒక లైలా కోసం సినిమాతో మొదలు పెట్టి చివరిగా వచ్చిన రాదే శ్యామ్ సినిమా వరకు ఈ అమ్మడు తన నటనతో అందంతో కవ్వించింది. కాగా ఈ అమ్మడు తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది. అయితే గతకొంతకాలంగా ఈ అమ్మడికి కాలం కలిసి రావడం లేదు. చేసిన సినిమాలన్నీ దారుణంగా నిరాశపరిచాయి. ఒక్క భాషలో కాదు ఆమె నటించిన అన్ని బాషల సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. ఇప్పుడు యంగ్ బ్యూటీస్ క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్నారు. దాంతో ఇప్పుడు పూజా కూడా స్పీడ్ పెంచాలని నిర్ణయించుకుంది. ఇప్పటికే తమిళ్ లో ఓ సినిమా హిందీలో ఓ సినిమాను లైనప్ చేసింది. అంతేకాదు ఈసారి డోస్ పెంచి తన అందంతో ప్రేక్షకులను కట్టిపడేయడానికి రెడీ అవుతుంది. ఇప్పటికే ఈ అమ్మడు తన గ్లామర్ తో కురాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది. కాగా ఇప్పుడు ఓ రొమాంటిక్ సినిమాలో రెచ్చిపోయిందని తెలుస్తుంది. పూజగా తమిళ్ లో దళపతి విజయ్ సరసన ఓ సినిమా చేస్తుంది. అలాగే హిందీలో షాహిద్ కపూర్ తో కలిసి ఓ సినిమా చేస్తుంది. దేవా అనే టైటిల్ తో వస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో పూజా రొమాంటిక్స్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందని తెలుస్తుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమాలో రొమాంటిక్ సీన్స్, బోల్డ్ డైలాగ్స్, అసభ్యకరమైన సన్నివేశాలు ఉండటం పై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో లిప్ లాక్స్ కు కొదవే లేదు అని తెలుస్తుంది. సినిమాలో మొత్తంగా ఆరు లిప్ లాక్స్ ఉంటాయని తెలుస్తుంది. అంతే కాదు షాహిద్ కపూర్-పూజాహెగ్డే మధ్య ఈ లిప్ లాక్ సీన్ ఓ రేంజ్ లో ఉండటంతో ఆ సీన్ ను సెన్సార్ బోర్డు తొలగించాలని సూచిందని తెలుస్తుంది. మొత్తానికి పూజా రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందట. మరి ఈ సినిమా పూజకు ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి.



# విప్లవం ఎవరి కోసం వేచి ఉండదు..

## - క్యూరియాసిటీ పెంచుతోన్న శివకార్తికేయన్ ఎస్‌కే 25 లుక్

కోలీవుడ్ యాక్టర్ శివకార్తికేయన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి సుధా కొంగర డైరెక్షన్‌లో రాబోతున్న ఎస్‌కే 25 (SK-25). పీరియాడిక్ ఫిల్మ్‌గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ప్రీ లుక్ రూపంలో బయటకు వచ్చింది.విప్లవం ఎవరి కోసం వేచి ఉండదు.. విప్లవానికి రేపు నాంది పలుకబోతున్నాం.. అంటూ శివకార్తికేయన్ సీసాకు మంటలంటిస్తున్న ప్రీ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ మూవీ అనౌన్స్‌మెంట్ టీజర్ రేపు సాయంత్రం 4 గంటలకు ఉండబోతున్నట్టు ప్రకటించారు. శివకార్తికేయన్ ఏదో సరికొత్త పాయింట్‌ను తీసుకురాబోతున్నాడని ఈ లుక్‌తో అర్థమవుతోంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. జయం రవి, అథర్వ మురళి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పటికే శివకార్తికేయన్ ఎస్‌కే25 గురించి మాట్లాడుతూ.. ప్రోమో షూట్ పూర్తయిందని చెప్పాడు. జయం రవి సార్ విలన్‌గా నటించడం సంతోషంగా ఉంది. ఇది చాలా పవర్ ఫుల్ రోల్. నేను కాలేజీ రోజుల్లో జయం రవి సార్ సినిమాలు చాలా చూశా. ఆయన సీనియర్. మేమిద్దరం ఫైట్ చేయబోతున్నామంటే ఎక్జయిటింగ్‌గా ఉందన్నాడు.

# అఖండ-2 నుంచి ప్రగ్యా జైస్వాల్ అవుట్

ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది. బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది.




# క్రేజీ టాక్‌లో నిజమెంత..?

## తారక్, హృతిక్ రోషన్ వార్ 2లో మహేశ్ బాబు..

గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ కాంబోలో వస్తోన్న ప్రాజెక్ట్ వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ గురించి ఆసక్తికర వార్త రౌండప్ చేస్తోంది. మూవీ లవర్స్, అభిమానులకు థ్రిల్లింగ్ ట్విస్ట్ ఇచ్చేలా టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు కూడా ఈ సినిమాలో భాగం కాబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఇందులో మహేశ్ బాబు నటించడం లేదని, వార్ 2 తెలుగు వెర్షన్‌కు వాయిస్ అందించబోతున్నాడని బీటౌన్ సర్కిల్ టాక్. అంతేకాదు హిందీ వెర్షన్‌కు రణ్‌బీర్ కపూర్ వాయిస్ అందించబోతున్నాడట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే వార్ 2 జూనియర్ ఎన్టీఆర్-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న రెండో సినిమా కానుంది. మహేశ్ బాబు ఇప్పటికే తారక్ నటించిన బాద్ షా సినిమాకు వాయిస్ ఓవర్ అందించాడని తెలిసిందే. ఇప్పటికే మేకర్స్ షేర్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వార్ 2 లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.





# తొలిసారి సీనియర్ హీరో తో మాళవిక రోమాన్స్ కు రెడీ

సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్. ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహనన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో సంగీత, సిద్దిఖీ, సంగీత్ ప్రతాప్, నిషాన్, లలు అలెక్స్, జనార్ధనన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 10 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com